11th YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 66 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట బుధవారం 12 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 66 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA WED 12 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## కార్యకర్తే అధినేత... అధికారంలో ఉన్నాం అని నిర్లక్ష్యం వద్దు

- టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లతో నారా లోకేశ్ కీలక సమావేశం
- ఈ నెలాఖరులోగా పార్టీ, నామినేటెడ్ పదవులన్నీ భర్తీ చేస్తామని ప్రకటన
- ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ నిర్వహించి సమస్యలు తీర్చాలని స్పష్టీకరణ
- వైసీపీ హయాంలోని అక్రమ కేసులను సమీక్షించి న్యాయం చేస్తామని హామీ
- ఇంఛార్జ్ మంత్రులు, మిత్రపక్షాలతో సమన్వయంగా పనిచేయాలని సూచన



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన అధినేతలని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందని మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నేడు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కోఆర్డినేటర్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు, నాయకులకు ఆయన పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

"టీడీపీ సిద్ధాంతం ప్రకారం పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ విధానం పక్కాగా అమలవ్వాలి. ప్రతీ కార్యకర్తకు తగిన గౌరవం, ప్రాధాన్యం దక్కేలా చూడాలి. అధికారంలోకి వచ్చామన్న భావనతో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత కసితో, పట్టుదలతో పనిచేశామో, ఇప్పుడు అంతకుమించిన ఉత్సాహంతో పనిచేసి కార్యకర్తలకు అండగా నిలవాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలకు, కార్యకర్తలకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

**నెలాఖరులోగా పదవుల భర్తీ**

ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు తప్పనిసరిగా 'గ్రీవెన్స్' కార్యక్రమాలు నిర్వహించాలని లోకేశ్ ఆదేశించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని తమ స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులను ఈ నెలాఖరులోగా భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

వివరాలు 2లో..

## అది భక్తి కాదు... రాజకీయ నటన

### పవన్ కల్యాణ్ పై రోజా ఫైర్

- సనాతన ధర్మంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు... మండిపడ్డ రోజా
- పవన్ ఆందోళనంతా రాజకీయ నటన అని విమర్శ
- చంద్రబాబును రక్షించడానికే ధర్మంపై మాట్లాడుతున్నారని ఆరోపణ
- పవన్ ప్రసంగాల్లో చిత్తశుద్ధి లోపించిందని వ్యాఖ్య
- తిరుమలకు బోర్డులు కాదు నిజాయతీ అవసరమని స్పష్టం
- ముందు నిలకడగా ఉండటం నేర్చుకోవాలని పవన్‌కు హితవు



పెన్ పవర్ డెస్క్:సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువె త్తుతున్నాయి. తాజాగా, ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి రోజా కూడా పవన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

వివరాలు 2లో..



## అమరావతి విచ్చేసిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్...

### ఏపీ సమస్యలు వివరించిన సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భేటీ
- గంటపాటు కొనసాగిన కీలక సమావేశం
- రాష్ట్రంలో వ్యవసాయం, సాగునీటి అంశాలపై చర్చ
- మొంథా తుపాను నష్టాన్ని వివరించిన ముఖ్యమంత్రి
- రైతుల కోసం రూ. 695 కోట్ల అదనపు నిధులు కోరిన సీఎం
- తోతాపూరి రైతులకు రూ. 100 కోట్లు విడుదల చేయాలని వినతి


పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భేటీ అయ్యారు. చంద్రబాబు ఆహ్వానం మేరకు శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం నాడు అమరావతిలోని సీఎం క్యాంపు

వివరాలు 2లో..

## ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

### భూటాన్ నుంచి మోదీ హెచ్చరిక

- ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారులో భారీ పేలుడు
- భూటాన్ పర్యటన నుంచే తీవ్రంగా స్పందించిన ప్రధాని
- బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంటుందని భరోసా



పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన కుట్రదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. నిన్న సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 13 మంది మరణించగా, 20 మంది గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు రోజుల

వివరాలు 2లో..

## బీహార్‌లో మళ్లీ ఎన్డీయే ప్రభంజనం... ముక్తకంఠంతో చెబుతున్న ఎగ్జిట్ పోల్స్!

- బీహార్ లో నేడు ముగిసిన రెండో విడత పోలింగ్
- ఎగ్జిట్ పోల్స్ వెల్లడి.. ఎన్డీయేకు భారీ మెజారిటీ అంచనా
- మహాగట్బంధన్‌కు నిరాశ తప్పదంటున్న సర్వేలు
- పనిచేయని ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' ఫ్యాక్టర్
- ఎన్డీయే వైపు భారీగా మొగ్గు చూపిన మహిళా ఓటర్లు
- దాదాపు అన్ని సర్వేల్లోనూ బీజేపీ కూటమికే పట్టం

వివరాలు 2లో..




## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్... ఆరుగురు మావోయిస్టుల మృతి



- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు
- బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఘటన
- భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం
- మావోయిస్టుల ఉనికి తగ్గిపోయిందన్న బస్తర్ రేంజ్ ఐజీ
- తప్పించుకున్న మావోల కోసం అడవులను జల్లెడ పడుతున్న బలగాలు

పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ ఎన్నికపై బెట్టింగ్




- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై వందల కోట్ల రూపాయల బెట్టింగ్...!
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హెూరాహెూరీ
- ఫలితాలపై భారీ స్థాయిలో బెట్టింగులు బీహార్ ఎన్నికల ఫలితాలపై కూడా బెట్టింగులు

పెన్ పవర్ డెస్క్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అది ,కారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తుండటం, అత్యధికంగా సెటిలర్ ఓటర్లు ఉన్న నియోజకవర్గం కావడంతో ఈ ఉప ఎన్నికకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్

వివరాలు 2లో..

## నేను మాటిస్తున్నా.. ఢిల్లీ పేలుళ్లకు కారణమైన ఏ ఒక్కరినీ వదలిపెట్టం



పెన్ పవర్ డెస్క్:: దేశంలో సంచలనం సృష్టించిన ఢిల్లీ పేలుళ్ల ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పేలుళ్లకు బాధ్యులైన ఏ ఒక్కరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నిందితులను చట్టం ముందు నిలబెడతామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నానని అన్నారు. ఢిల్లీ పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దర్యాప్తు సంస్థలు ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నాయని తెలిపారు. విచారణ పూర్తి కాగానే నివేదిక ఆధారంగా

వివరాలు 2లో..

## విజయనగరం ఉగ్ర కుట్ర కేసు... ఇద్దరిపై చార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

- ఏపీ, తెలంగాణ టెర్రర్ కుట్ర కేసులో ఇద్దరిపై చార్జిషీట్
- సోషల్ మీడియా ద్వారా యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షిస్తున్నారని ఆరోపణ
- నిందితుల్లో ఒకరు విజయనగరం వాసి, మరొకరు హైదరాబాద్ వాసి
- విశాఖ నేవీ గూఢచర్యం కేసులో మరో ఇద్దరు దోషులకు జైలుశిక్ష
- నిందితులకు 5 ఏళ్ల 10 నెలల సాధారణ జైలుశిక్ష ఖరారు
- యూఏపీఏ, అధికార రహస్యాల చట్టం కింద శిక్ష విధించిన కోర్టు

వివరాలు 2లో..




## తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు... హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

- సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలంటూ పవన్ కల్యాణ్ ట్వీట్
- తిరుపతి లడ్డూ కేవలం ప్రసాదం కాదు, అది ఒక ఉమ్మడి భావోద్వేగం అని వెల్లడి
- సనాతన ఆచారాలను ఎగతాళి చేయడం కోట్ల మంది నమ్మకాన్ని దెబ్బతీయడమేనని వ్యాఖ్యలు
- లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..

## ఓ మై గాడ్... నాకు నిజంగా ఆశ్చర్యం వేస్తోంది

### పవన్ కల్యాణ్ పై అంబటి రాంబాబు ఫైర్

- తిరుపతి, సింహాచలంలో భక్తులు చనిపోయినప్పుడు పవన్ ఎక్కడ ఉన్నారన్న అంబటి
- టీడీపీ నేత వద్ద లక్షల కిలోల గోమాంసం దొరికితే ఎందుకు స్పందించలేదని ప్రశ్న
- వైసీపీ ర్యాలీలకు ముందు చంద్రబాబు చెప్పినట్టే పవన్ ట్వీట్లు చేస్తున్నారా? అంటూ ఆగ్రహం
- సనాతన ధర్మ యోధుడినని చెప్పుకోవడం వెనుక ఉన్న నిజ స్వరూపం ఇదేనా? అంటూ ట్వీట్



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఎన్డీయే గెలిచినా నితీష్ కి ఛాన్స్ ఎంతవరకు ?

బీహార్ సీఎం గా గత రెండు దశాబ్దాలుగా నితీష్ కుమార్ పాలిస్తున్నారు. మధ్యలో కొన్ని నెలలు తప్ప 2005 నుంచి ఆయనే బీహార్ సీఎం గా ఉన్నారు. 2020లో ఎన్డీయే కూటమితో జత కట్టి నితీష్ సీఎం అయ్యారు. ఈసారి కూడా ఆయన ఎన్డీయేతో కలిసే ఎన్నికలకు వెళ్ళారు. అయితే ఈసారి ఎన్నికలు మొదలైన దగ్గర నుంచి నితీష్ మళ్ళీ సీఎం కారు అని విపక్షం ప్రచారం చేస్తూ వచ్చింది. అంతే కాదు రాజకీయ విశ్లేషణలు అలాగే వెలువడ్డాయి. ఇక చూస్తే మంగళవారంతో రెండవ విడత పోలింగ్ ముగిసింది. ఈ నెల 14న ఫలితాలు రానున్నాయి.

**వార్ వన్ సైడేనా :**

ఇలా పోలింగ్ ముగిసిందో లేదో ఎగ్జిట్ పోల్స్ సర్వేలు ఒక్కోటిగా బయటకు వచ్చాయి. బీహార్ లో ఎవరు అధికారం చేపడతారు అన్నది చూస్తే కనుక ఎన్డీయేకే అవకాశాలు అన్నీ దాదాపుగా అనేక సర్వే ఏజెన్సీలు గట్టిగానే చెప్పేశాయి. ఒక విధంగా చెప్పాలీ అంటే వార్ వన్ సైడ్ గా సాగింది అని అంటున్నారు. మహా ఘట్ బంధన్ ఈసారి తప్పకుండా పవర్ లోకి వస్తుందని భావించినా ఏ ఒక్క సర్వే కూడా అధికారంలోకి దరిదాపుల్లోకి వస్తుందని తేల్చి చెప్పలేదు. దాంతో ఎన్డీయే గెలుపు ఖాయమని ప్రచారం ఊపందుకుంది.

**కొత్త చర్చ :**

ఇక బీహార్ లో ఎవరు సీఎం అవుతారు అన్నది కొత్త చర్చగా ముందుకు వస్తోంది. ఎన్డీయే గెలిస్తే నితీష్ కుమార్ సీఎం అని అంతా అనుకుంటున్నారు. కానీ బిగ్ ట్విస్ట్ ఏమైనా ఉంటుందా అన్నదే ఇపుడు హాట్ డిబేట్ కి కారణం. బీజేపీ అయితే బీహార్ సీఎం పదవి మీద కన్నేసింది అని చాలా కాలంగా చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి కీలకంగా ఉన్నారు. ఆయన బీహార్ ఎన్డీయేలో అత్యంత ముఖ్య పాత్ర సైతం పోషిస్తున్నారు. పేరు చెప్పకపోయినా ఆయననే బీజేపీ ప్రాజెక్ట్ చేస్తూ వస్తోంది. ఎన్డీయే ఎన్నికల మ్యానిఫెస్టో సైతం నితీష్ కుమార్ తో కలసి ఆయన ఆవిష్కరించారు. దాంతో ఆయనకు అవకాశాలు ఉన్నాయా అన్నదే కొత్త చర్చ.

**జేడీయూ బెటర్ పొజిషన్ :**

అయితే ఎగ్జిట్ పోల్ సర్వేలు చూస్తే కనుక గతం కంటే ఎన్డీయేకు ఎక్కువ సీట్లు వస్తాయని తేల్చాయి. అందులో బీజేపీతో పాటు జేడీయూ సైతం మంచి పర్ఫార్మెన్స్ చేసిందని కనిపిస్తోంది. ఆ విధంగా విశ్లేషణలు కూడా ఉన్నాయి. అయితే ఈ సర్వేలలో పేర్కొన్న మేరకు ఎన్డీయేకు 160 సీట్ల దాకా వస్తే మాత్రం నితీష్ కుమార్ సీఎం కాకపోవచ్చు అని అంటున్నారు. అపుడు బీజేపీకి చెందిన వారే సీఎం గా ఉంటారు అని అంటున్నారు. జేడీయూలో కొంత అసంతృప్తి ఉన్నా దానిని దాటుకుని ముందుకు వెళ్ళే సంఖ్యా బలం ఎన్డీయేకు ఈ లార్జ్ నంబర్ తో ఉంటుందని అంటున్నారు. అలా కాకుండా నంబర్ ఏ 130 దగ్గరలో ఆగిపోతే మాత్రం నితీష్ కుమార్ కి చాన్స్ రావచ్చు అన్నది మరో చర్చ. మొత్తానికి చూడాల్సి ఉంది. ఎన్డీఏ గెలిస్తే కనుక నితీష్ కుమార్ సీఎం అవుతారా లేక కొత్త సీఎం వస్తారా అన్నది.

# అది భక్తి కాదు... రాజకీయ నటన

- మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్ ధర్మం గురించి మాట్లాడటం కేవలం రాజకీయ నటన అని, అందులో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆమె ఆరోపించారు."పవన్ కళ్యాణ్ గారూ, మీరు పవిత్రత, ధర్మం గురించి మాట్లాడిన ప్రతీసారి మీ పక్షపాత వైఖరి స్పష్టంగా బయటపడుతుంది. మీ ఆందోళన కేవలం ఎంపిక చేసుకున్న అంశాలకే పరిమితమని తెలిసిపోతుంది. తిరుమలలో భక్తులు చనిపోయినప్పుడు గానీ, వ్యవస్థలో తీవ్రమైన లోపాలు బయటపడినప్పుడు గానీ మీ నోరు పెగలలేదు. కానీ, ఎప్పుడైతే చంద్రబాబుకు ఒక రక్షణ కవచం అవసరమవుతుందో, అప్పుడు హఠాత్తుగా మీరు ధర్మం గురించి ప్రవచనాలు మొదలుపెడతారు. దీన్ని భక్తి అనరు, స్వచ్ఛమైన రాజకీయ నటన అంటారు. మీరు నిజాయతీ గురించి మాట్లాడతారు, కానీ నిజాయతీ అంటే మనకు అసౌకర్యంగా ఉన్నప్పుడు కూడా నిజాన్ని నిర్భయంగా చెప్పగలగడం. మీరు ఆ పని ఎప్పుడూ చేయలేదు. మీ సొంత మిత్రపక్షాల నుంచి జవాబుదారీతనం రాబట్టాల్సిన సమయం వచ్చినప్పుడు మౌనంగా ఉంటూ, సులభమైన లక్ష్యాలను ఎంచుకుని విమర్శలు చేస్తారు. అందుకే మీ ధర్మోపన్యాసాలు డొల్లగా వినిపిస్తున్నాయి. ధర్మం గురించి గొప్ప ప్రసంగాలు ఎవరైనా ఇవ్వగలరు. కానీ అసలైన అవసరం వచ్చినప్పుడు దాని కోసం నిలబడే ధైర్యం ఎవరికి ఉంది అన్నదే అసలైన ప్రశ్న. ఆ పరీక్షలో మీరు ప్రతీసారీ విఫలమయ్యారు. తిరుమల సమస్యలను ఏదో ఒక బోర్డు లేదా కమిటీ పరిష్కరించదు. చిత్తశుద్ధి, నిజాయతీ మాత్రమే పరిష్కరించగలవు. కానీ ఆ రెండూ మీ రాజకీయాల్లో కొరవడ్డాయి. ఇతరులకు నీతులు చెప్పే ముందు, ముందు మీరు నిలకడగా ఉండటం నేర్చుకోండి. తిరుమలకు కావాల్సింది చిత్తశుద్ధి... మీలాంటి వారి స్క్రిప్టెడ్ ఆక్రోశాలు కాదు" రోజా హితవు పలికారు.

# విజయనగరం ఉగ్ర కుట్ర కేసు... ఇద్దరిపై చార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన విజయనగరం టెర్రర్ కుట్ర కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కీలక ముందడుగు వేసింది. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులపై విశాఖపట్నంలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో మంగళవారం చార్జిషీట్ దాఖలు చేసింది. నిందితుల్లో ఒకరు విజయనగరం జిల్లాకు చెందిన సిరాజ్ ఉర్ రహ్మాన్ కాగా, మరొకరు తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ సమీర్.

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా దేశవ్యాప్తంగా యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపించి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు ప్రాంతాల్లో దాడులకు కుట్ర పన్నారనేది వీరిపై ప్రధాన ఆరోపణ. ఈ మేరకు వారిపై భారతీయ న్యాయ సంహిత , పేలుడు పదార్థాల చట్టం, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ) కింద అభియోగాలు నమోదు చేశారు.

గత మే 16, 17 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ పోలీసులు సిరాజ్, సమీర్‌లను అరెస్ట్ చేశారు. అనంతరం కేసు తీవ్రత దృష్ట్యా ఎన్ఐఏ దర్యాప్తును చేపట్టింది. నిందితులు ఐసిస్ భావజాలంతో ప్రభావితమై, ఇన్‌స్టాగ్రామ్, సిగ్నల్ వంటి యాప్‌లలో పలు గ్రూపులు క్రియేట్ చేసి వందలాది మంది యువతను లక్ష్యంగా చేసుకుని విద్వేష ప్రచారానికి పాల్పడినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. దేశ సమగ్రత, భద్రత, మత సామరస్యానికి భంగం కలిగించేలా వీరి కార్యకలాపాలు సాగాయని అధికారులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఈ కుట్ర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని ఎన్ఐఏ ఒక ప్రకటనలో తెలిపింది.

**నేవీ గూఢచర్యం కేసులో ఇద్దరికి జైలుశిక్ష**

ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌తో సంబంధాలున్న విశాఖపట్నం నేవీ గూఢచర్యం కేసులో మరో ఇద్దరు నిందితులకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు శిక్ష ఖరారు చేసింది. విశాఖపట్నం జిల్లాకు చెందిన కలవలపల్లి కొండబాబు,

హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లాకు చెందిన అవినాశ్ సోమల్‌కు 5 సంవత్సరాల 10 నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. యూఏపీఏ సెక్షన్ 18, అధికార రహస్యాల చట్టంలోని సెక్షన్ 3 కింద కోర్టు వీరిని దోషులుగా తేల్చింది. దీంతో పాటు ఇద్దరికీ చెరో రూ. 5,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఏడాది జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది.

# కార్యకర్తే అధినేత... అధికారంలో ఉన్నాం అని నిర్లక్ష్యం వద్దు

- మొదటి పేజి తరువాయి

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులన్నింటినీ సమీక్షించి, వారికి చట్టపరంగా న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

**సమన్వయంతో ముందుకు సాగాలి**

రాష్ట్రంలోని అన్ని జోన్ల కోఆర్డినేటర్లు తమ పరిధిలోని ఇంఛార్జ్ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని లోకేశ్ సూచించారు. ముఖ్యంగా జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో టీడీపీ ఇంఛార్జ్‌లు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. జోనల్ కోఆర్డినేటర్లు ప్రతి నియోజకవర్గంలో పర్యటించి, పార్టీ వ్యవహారాలపై సమీక్షలు జరపాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు మధ్య సత్సంబంధాలు పెంచే బాధ్యత కోఆర్డినేటర్లదేనని స్పష్టం చేశారు. క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి కార్యకర్తలు, కుటుంబ సాధికార సారథులతో సమావేశాలు నిర్వహించి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలన్నారు.

ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు పింఛన్ల పంపిణీ, గ్రీవెన్స్, క్యాడర్ మీటింగ్స్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలలో తప్పనిసరిగా పాల్గొనేలా చూడాలని జోనల్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమాలపై వారు సమర్పించే నివేదికలను పార్టీ అధిష్ఠానం ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని తెలిపారు. పార్టీ ప్రమాద బీమాకు సంబంధించిన చెక్కులను కూడా సకాలంలో బాధిత కుటుంబాలకు అందజేయాలని ఆదేశించారు. ప్రతీ నాయకుడు పార్టీ నిర్దేశించిన మార్గంలోనే నడవాలని, సమష్టి కృషితో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జోనల్ కోఆర్డినేటర్లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీదా రవిచంద్ర యాదవ్, దామచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో మళ్లీ ఎన్డీయే ప్రభంజనం... ముక్తకంఠంతో చెబుతున్న ఎగ్జిట్ పోల్స్!

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే మరోసారి ఘన విజయం సాధించబోతోందని ఎగ్జిట్ పోల్స్ ముక్తకంఠంతో చెబుతున్నాయి. మంగళవారం రెండో విడత పోలింగ్ ముగిసిన వెంటనే వెలువడిన దాదాపు అన్ని సర్వేలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకే అధికారాన్ని కట్టబెట్టాయి. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి అయిన మహాగట్బంధన్ కూటమికి తీవ్ర నిరాశ తప్పదని అంచనా వేశాయి. వివిధ జాతీయ సర్వే సంస్థలు విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, ఎన్డీయేకు 130 నుంచి 167 సీట్ల వరకు దక్కే అవకాశం ఉంది. మరోవైపు, మహాగట్బంధన్ కూటమి 70 నుంచి 108 స్థానాల మధ్య పరిమితం కావొచ్చని తెలుస్తోంది. బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 122 సీట్ల మేజిక్ ఫిగర్ అవసరం కాగా, ఎన్డీయే సునాయాసంగా ఆ మార్కును దాటుతుందని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రభావం చూపుతారని భావించిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ ఏమాత్రం సత్తా చాటలేకపోయిందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చాలా సర్వేలు ఆయన పార్టీకి 0 నుంచి 5 సీట్ల లోపే వస్తాయని పేర్కొన్నాయి. దీంతో, బీహార్ రాజకీయాలపై 'పీకే ఫ్యాక్టర్' పనిచేయలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

మ్యాట్రిజ్ ఎగ్జిట్ పోల్ ప్రకారం, మిథిలాంచల్, భాగల్‌పూర్ వంటి ప్రాంతాల్లో ఎన్డీయే ప్రభంజనం సృష్టించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, 65 శాతం మంది మహిళా ఓటర్లు ఎన్డీయేకు మద్దతుగా నిలిచినట్లు ఈ సర్వే వెల్లడించింది. అలాగే, 51 శాతం ఓబీసీలు, 49 శాతం ఎస్సీ ఓటర్లు కూడా ఎన్డీయే వైపే మొగ్గు చూపినట్లు పేర్కొంది. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఈ విధంగా ఉన్నప్పటికీ, పూర్తి ఫలితాలు తెలియాలంటే ఓట్ల లెక్కింపు వరకు వేచి చూడాల్సిందే.

బీహార్ లో మొత్తం 243 స్థానాలకు గాను... నవంబరు 6న జరిగిన తొలి విడతలో 121 స్థానాలకు పోలింగ్ జరిగింది. నేడు (నవంబరు 11) రెండో విడతలో మిగిలిన 122 స్థానాలకు పోలింగ్ చేపట్టారు. పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియగానే, ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. రెండు విడతల పోలింగ్ పూర్తయ్యాక ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఏ పార్టీ పరిస్థితి ఎలా ఉందో చూస్తే...

# ఓ మై గాడ్... నాకు నిజంగా ఆశ్చర్యం వేస్తోంది

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, ఆయన పూర్తిగా చంద్రబాబు చేతిలో రాజకీయ కీలుబొమ్మగా మారారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేవలం చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను అనుసరిస్తూ, ఆయన రాజకీయ ప్రయోజనాల కోసమే పవన్ పనిచేస్తున్నారని అంబటి ధ్వజమెత్తారు."ఓ మై గాడ్... నిజంగా నాకు ఆశ్చర్యం వేస్తోంది. సనాతన ధర్మ యోధుడినని చెప్పుకునే పవన్ కల్యాణ్ గారు ఎట్టకేలకు తన సుదీర్ఘ నిద్ర నుంచి బయటకు వచ్చారు. కానీ ఆయన వచ్చింది న్యాయం కోసమో, ధర్మం కోసమో కాదు. కేవలం చంద్రబాబు తన రాజకీయ ప్రయోజనాల కోసం వాయించే ప్రచార డప్పుకు అనుగుణంగా డ్యాన్స్ చేయడానికి మాత్రమే! ఇది చూస్తుంటే నాకు నవ్వొస్తోంది. నేను సూటిగా అడుగుతున్నాను. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయినప్పుడు ఈ ధర్మ పరిరక్షకుడు ఎక్కడికి వెళ్లారు? సింహాచలంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయినప్పుడు ఈయన దైవాగ్రహం ఏమైంది? కాశీబుగ్గలో తొమ్మిది మంది అమాయకులు మరణించినప్పుడు ఈ మహాయోధుడు ఎందుకు కనిపించలేదు? ఒక్కటంటే ఒక్క సంఘటన జరిగిన చోటుకు ఆయన వెళ్లలేదు. ఒక్క మాట మాట్లాడలేదు. కనీసం ప్రగాఢ సానుభూతి కూడా ప్రకటించలేదు. ఒక ప్రజా నాయకుడి నుంచి కనీసం ఆశించే మానవత్వం కూడా చూపించకుండా, బాధిత కుటుంబాలను కలవకుండా ఏం సాధించారు? ఇక అసలు విషయానికి వద్దాం. విశాఖపట్నంలో టీడీపీ నేత సుబ్రహ్మణ్య గుప్తాకు చెందిన కోల్డ్ స్టోరేజ్‌లో 1,89,000 కిలోల గోమాంసం పట్టుబడినప్పుడు, సనాతన ధర్మాన్ని కాపాడతానని చెప్పే పవన్ కల్యాణ్ గారు మళ్ళీ మాయమైపోయారు. ఆ ఘటనపై ఆయనలో ఎలాంటి ఆగ్రహం లేదు, కనీసం

ఖండన లేదు. కేవలం నిశ్శబ్దం, కపటత్వం మాత్రమే కనిపించాయి. కానీ ఈ రోజు, సరిగ్గా నవంబర్ 12న వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ తలపెట్టిన ర్యాలీలకు ముందు, పవన్ గారు అకస్మాత్తుగా మేల్కొన్నారు. వెంటనే 'ఎక్స్' లోకి వచ్చి చంద్రబాబు అందించిన పాత చింతకాయ పచ్చడి లాంటి స్క్రిప్ట్‌ను వల్లించడం మొదలుపెట్టారు. పవన్ గారూ, దీన్ని ధర్మం అనరు. ఇది నిస్సిగ్గుగా చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలా మారి చేస్తున్న రాజకీయ నాటకం. ఇది మీ నిబద్ధతను, మీ సిద్ధాంతాలను మీరే అపహాస్యం చేసుకోవడం కాదా? జనం అన్నీ గమనిస్తున్నారన్న విషయం మీకు గుర్తుందా?" అంటూ అంబటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు... హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

- మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు."సనాతనుల మనోభావాలను, ఆచారాలను ఎగతాళి చేసినప్పుడు లేదా కించపరిచినప్పుడు అది కేవలం బాధ కలిగించడమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలి. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మన సనాతన ధర్మం అత్యంత పురాతనమైన, నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికత అని పేర్కొన్న పవన్, భాగస్వాములందరి ఏకాభిప్రాయంతో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను స్థాపించడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకుముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. "పాలు లేని కల్తీ నెయ్యిలో మతోన్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయకుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి" అంటూ ట్వీట్ చేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై బెట్టింగ్

- మొదటి పేజి తరువాయి

పార్టీల మధ్య హోరాహోరీ పోరు కనిపించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై భారీ స్థాయిలో బెట్టింగ్‌లు జరిగినట్లు సమాచారం. దాదాపు 500 కోట్ల రూపాయల వరకు బెట్టింగ్‌లు జరిగాయని తెలుస్తోంది. గెలుపుతో పాటు మెజార్టీపై కూడా బెట్టింగ్‌లు వేసినట్లు చెబుతున్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలపై కూడా పెద్ద ఎత్తున బెట్టింగ్ కాశారని సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఆయా పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రచారం చేశారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే అవకాశాలు ఉన్నాయని ఎగ్జిట్ పోల్ సర్వేలు తెలుపుతున్నాయి.

# నేను మాటిస్తున్నా.. ఢిల్లీ పేలుళ్లకు కారణమైన ఏ ఒక్కరినీ వదలిపెట్టం

- మొదటి పేజి తరువాయి

ఈ విషాదానికి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పేలుడు బాధితులకు సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కూడా నివాళులర్పించింది. సుప్రీంకోర్టు చట్ట నియమాలను కాపాడటానికి కట్టుబడి ఉందని సీజేఐ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో సుప్రీంకోర్టు దేశ పౌరులకు అండగా నిలుస్తుందని అన్నారు.

# అమరావతి విచ్చేసిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్... ఏపీ సమస్యలు వివరించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు దాదాపు గంటపాటు సమావేశమయ్యారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ సమస్యలు, రైతుల సంక్షేమానికి అవసరమైన కేంద్ర ప్రభుత్వ సహకారంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన 'మొంథా' తుపాను వల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తుపాను కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ కింద సాగు చేసే రైతుల సంక్షేమానికి కేంద్రం నుంచి ప్రత్యేక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలను సీఎం కేంద్ర మంత్రి ముందుంచారు. పీఎం-ఆర్కేవీవై-పీడీఎంసీ (ప్రధానమంత్రి కృషి వికాస్ యోజన - పర్ డ్రాప్ మోర్ క్రాప్) పథకం కింద రాష్ట్రానికి అదనపు నిధులు కేటాయించాలని కోరారు. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు కలిపి రూ. 695 కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా, మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద తోతాపూరి మామిడి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను చంద్రబాబు వివరించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా రూ. 100 కోట్లను వెంటనే విడుదల చేయాలని శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. రాష్ట్ర రైతాంగ సమస్యలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా పాల్గొన్నారు.

# ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

- మొదటి పేజి తరువాయి

పర్యటన నిమిత్తం భూటాన్‌లో ఉన్న ప్రధాని మోదీ... థింపూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈ పేలుళ్ల వెనుక ఉన్న కుట్రను మన దర్యాప్తు సంస్థలు ఛేదిస్తాయి. సూత్రధారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు నిలబెడతాం" అని మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చానని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "నిన్న సాయంత్రం జరిగిన ఈ భయానక ఘటన అందరినీ విషాదంలోకి నెట్టింది. బాధిత కుటుంబాల దుఃఖాన్ని నేను అర్థం చేసుకోగలను. ఈ కష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న అన్ని ఏజెన్సీలతో తాను రాత్రంతా టచ్‌లోనే ఉన్నానని ప్రధాని వెల్లడించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్... ఆరుగురు మావోయిస్టుల మృతి

- మొదటి పేజి తరువాయి

ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఆపరేషన్ మావోయిస్టుల కార్యకలాపాలను అణచివేయడంలో కీలక ముందడుగు అని పోలీసు అధికారులు వెల్లడించారు. పక్కా నిఘా సమాచారంతో ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. బీజాపూర్, దంతెవాడ జిల్లాల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా అడవుల్లోకి వెళ్లాయి. ఉదయం 10 గంటల సమయంలో భద్రతా బలగాలను గమనించిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించగా, బలగాలు దీటుగా ఎదురుకాల్పులు జరిపాయి. సాయంత్రం వరకు కాల్పులు అడపాదడపా కొనసాగాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధ్రువీకరించారు. ఘటనా స్థలం నుంచి ఇన్సాస్ రైఫిల్స్, స్టెన్ గన్స్, .303 రైఫిల్స్‌తో పాటు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. మావోయిస్టుల యూనిఫాంలు, కమ్యూనికేషన్ పరికరాలు, విప్లవ సాహిత్యం పుస్తకాలు కూడా లభించాయని తెలిపారు. ఈ ఆపరేషన్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్పందించారు. "ప్రస్తుతం మావోయిస్టు సంస్థ నాయకత్వం, దిశానిర్దేశం లేకుండా నైతికంగా దెబ్బతింది. కేవలం అబూజ్‌మఢ్ అడవుల్లోని కొన్ని ప్రాంతాలకే వారి ఉనికి పరిమితమైంది. నిఘా ఆధారిత ఆపరేషన్ల విజయానికి ఇది నిదర్శనం" అని ఆయన వ్యాఖ్యానించారు. తప్పించుకున్న మావోయిస్టులు పొరుగు జిల్లాల్లోకి ప్రవేశించకుండా అదనపు బలగాలను మోహరించి, అడవులను జల్లెడ పడుతున్నామని ఆయన తెలిపారు.

### గిరిజనులకు ఆధార్ కార్డ్ సెంటర్ ని ప్రారంభించిన.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య.





**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , నవంబర్ 11 :**గిరిజనులకు ఆధార్ కార్డ్ సెంటర్ ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు

ఎం సుబ్బయ్య ,స్వాతంత్ర సమరయోధుడు గిరిజన ముద్దుబిడ్డ భీర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా పుత్తూరు నియోజకవర్గం గోపాల కృష్ణాపురం ఎస్టి కాలనీ నందు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, పూజ్యులు నారా చంద్రబాబునాయుడు గారి దిశ నిర్దేశముతో స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నాయుడు ,ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య, మరియు తిరుపతి జిల్లా గిరిజన అధికారి బి రాజు సోము ,ఆధ్వర్యంలో ఆధార్ కార్డ్ క్యాంప్ సెంటర్ ని ప్రారంభించడం జరిగినది, ఈ కార్యక్రమానికి స్థానిక గిరిజనులు అధికారులు పాల్గొనడం జరిగింది.స్వాతంత్ర సమరయోధుడు గిరిజన ముద్దుబిడ్డ భీర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా పుత్తూరు నియోజకవర్గం గోపాల కృష్ణాపురం ఎస్టి కాలనీ నందు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పూజ్యులు నారా చంద్రబాబునాయుడు, దిశ నిర్దేశముతో స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నాయుడు,ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య, మరియు తిరుపతి జిల్లా గిరిజన అధికారి బి రాజు సోము ,ఆధ్వర్యంలో ఆధార్ కార్డ్ క్యాంప్ సెంటర్ ని ప్రారంభించడం జరిగినది, ఈ కార్యక్రమానికి స్థానిక గిరిజనులు అధికారులు పాల్గొనడం జరిగింది.

## అక్కగారిపేటలో కోటి సంతకాల సేకరణ చేపట్టిన జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా



**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 11** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పెళ్ళకూరు మండలంలోని అక్కగారిపేట గ్రామంలో మంగళవారం పెళ్ళకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా స్థానిక వైసీపీ నేతలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ల ఆదేశాలతో కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఆమె అన్నారు.అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి అక్కగారిపేట గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సహాయం గా నిలిచిన శ్రీ సత్యసాయి సేవ సమితి.





**శ్రీ కాళహస్తి , పెన్ పవర్ , నవంబర్ 11:** గత వారంలో మొంథా తుపాను తో రాష్ట్రంలోని అనేకమంది నిరాశలయ్యారు తిరుపతి జిల్లా కె.వి.బి.పురం మండలంలోని కళతూరు,పాతపాలెం గ్రామంలో తుఫాన్ బాధితులు శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సుమారు 700 దుప్పట్లో పనిలో బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ పాండురంగయ్య మరియు సభ్యులు చెంగయ్య , రవిబాబు , దామోదరం, సునీల్ ,యశ్వంత్ , మునిరెడ్డి, లలితమ్మ ,ఉషాదేవి, సుబ్బమ్మ, చెంచులక్ష్మి మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.సభ్యులు మాట్లాడుతూ.... మన చుట్టుపక్కల తుఫాన్ బాధితులు అధికంగా ఉండడం చాలా బాధాకరం, దానికి స్పందించి మా సేవా సమితి తరపున సుమారు లక్ష రూపాయలు విలువ కలిగిన దుప్పట్లు ,పండ్లు, బిస్కెట్లు వాళ్ళకి అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో భద్రతా చర్యల పర్యవేక్షణ






**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 11:**ఢిల్లీలో జరిగిన బాంబు దాడుల నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఆలయంలోని భద్రతా విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడి,భక్తుల భద్రత కోసం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, క్షుణ్ణమైన తనిఖీలు, సీసీ కెమెరా పర్యవేక్షణ, లగేజ్ స్కానింగ్ మరియు అత్యవసర ప్రతిస్పందన చర్యలు వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు.చైర్మన్ మాట్లాడుతూ ౹ "ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్క భక్తుడి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలి. భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం అనుమతించబడదు," అన్నారు.అలాగే సెక్యూరిటీ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి, అన్ని ప్రవేశ ద్వారాల వద్ద భద్రతా తనిఖీలను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.

# చేనేతలకు బియ్యం సరకుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జల

### పాల్గొన్న రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్

### రైతాంగం తర్వాత చేనేత కు పెద్ద పీఠ వేస్తున్న కూటమి ప్రభుత్వం.



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, నవంబరు 11**తుఫాను లో మగ్గం గుంత లోనికి నీరు వచ్చి,ముడి సరకులు దెబ్బతిని, నష్ట పోయిన చేనేత కుటుంబాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన సేవా కార్యక్రమంలో భాగంగా చేనేతలకు బియ్యం సరకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ లు పాల్గొని, స్వయంగా లబ్ధిదారులకు సరకులను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వీనర్,డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు ప్రభుత్వం కు,ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. "చేనేత కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తమైన చర్య. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చేనేతల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోంది" అని త్యాగరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,చేనేత సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామానాయుడుకు పలికిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ, స్వాగతం పలికిన వేలూరు. కళ్యాణ్ రెడ్డి






**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 11**పెళ్లకూరు మండలం శిరసనంబేడు వద్ద ఎం ఎస్ ఎం ఈ పార్క్ నిర్మాణ శంకుస్థాపన చేయడం కోసం మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ విచ్చేశారు. నెల్లూరు యూత్ లీడర్ వేలూరు. కళ్యాణ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు కు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ లకు వేలూరు. కళ్యాణ్ రెడ్డి శాలువాలు కప్పి,సన్మానించి,స్వాగతం పలికారు.

## జాతీయ రహదారిపై లారీ బీభత్సం...




**నెల్లూరు పెన్ పవర్:11**అతి వేగంగా లారీ ఢీ కొట్టడంతో రోడ్డు పక్కన మొక్కజొన్న కంకులు అమ్మే వ్యక్తి తో పాటు మరో ఇద్దరు మృతి.మరో ముగ్గురికి తీవ్ర గాయాలు..బైక్ లు, ఓ టాటా ఎస్ ఆటో, చక్రాల బండి ధ్వంసం..చెన్నై నుండి విజయవాడ వైపు వెళుతున్న 10 చక్రాల లారీ...ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు..లారీ అతివేగమే ప్రమాదానికి కారణం అని ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు...లారీ వేగం దాటికి నుజ్జు నుజ్జు అయిన బైక్ లు, విరిగి పడిన చెట్టు కొమ్మలు..క్షతగాత్రులను దగ్గరలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు...బాదితులు వివరాలు తెలియాల్సి ఉంది..

### ఢిల్లీ పేలుడు ఘటన అత్యంత శోచనీయం తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,నవంబర్ 11 :**దేశ రాజధాని ఢిల్లీ పేలుళ్ల ఘటన కు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ పేలుళ్ల ఘటన యావత్ భారతదేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, చనిపోయిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన ఉగ్రవాదులకు ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలని ఇట్టి సమయంలో యావత్ భారతదేశం ఒక్కటై ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెక్కిలించి వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, మునికృష్ణయ్య, అజిత్, వినాయక, చరణ్, నాగరాజు, మహేష్,ప్రతాప్, జోసఫ్, సారధి, అల్లావుద్దీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్సిపి కోటి సంతకాల కార్యక్రమాన్ని రాజుల పాలెం లో నిర్వహించారు.



**శ్రీకాళహస్తి , పెన్ పవర్ , నవంబర్ 11 :**ఏర్పేడు మండలం రాజుల పాలెం గ్రామపంచాయతీలో మన మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి యజ్ఞంలా తలపెట్టిన కోటి సంతకాల కార్యక్రమం లో భాగంగా ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు ఈరోజు రాజుల పాలెం లో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంఘనంగా నిర్వహించడం జరిగింది మండల ఇంచార్జ్ గిన్నెరి. కిషోర్ రెడ్డి , మండల అధ్యక్షులు రమణయ్య యాదవ్, ఎక్స్ ఎన్ పి టి సి మునిరత్నం రెడ్డి , మండల సీనియర్ నాయకులు సయ్యద్ కరీముల్లా , సీనియర్ నాయకుల వరదయ్య రమేష్ రత్నయ్య చిన్న పోండయ్య సిద్దు మస్తాను తదితర గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

### ప్రైవేట్ కంపెనీ బస్సు ఢీకొని ఒకరు మృతి..

## మరొకరి పరిస్థితి విషమం..




**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 13** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం అర్ధమాల గ్రామానికి చెందిన శివ(29) సోమవారం రోజున నాయుడుపేట నుండి తన స్వగ్రామం అర్ధమాలకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గ మధ్యలో నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద చిలమత్తూరు గ్రామానికి చెందిన శ్రావణి(27) అనే మహిళ లిఫ్ట్ అడగడంతో ఇద్దరూ వస్తుండగా నాయుడుపేటలోని కేకే కళ్యాణమండపం వద్దా %ూా39బఎ%7772 నంబర్ గల ప్రైవేట్ కంపెనీ బస్సు ఢీకొనడంతో శివ అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రావణి తీవ్రంగా గాయపడడంతో నెల్లూరులోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. నాయుడుపేట పోలీసులు కేసు నమోదు చేసి శివ మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం మంగళవారం ఇవ్వగా అర్ధమాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అతనికి భార్య చంద్రకళ(23) ఒక కుమార్తె కలదు. ఆ కుటుంబానికి అతడే ఆధారం అవడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబ సభ్యులు ఉన్నారు. ఆ ప్రైవేట్ కంపెనీ బస్సు యాజమాన్యం పై చర్యలు తీసుకొని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## యూనియన్ బ్యాంక్ రెండు లక్షల 95000 శివయ్యకి విరాళం



**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 11 :** 107సంవత్సరాలు సందర్భంగా ఖాతాదారులకు శుభాకాంక్షలు శ్రీకాళహస్తి పట్టణంలో జయరామ్ రాజు వీధి బ్యాంకులో బ్రాంచ్ మేనేజర్ శేఖర్ రెడ్డి, విలేకరులతో మాట్లాడుతూ 460 కోట్లు బిజినెస్ డిపాజిట్లు ఖాతాదారుల అప్పులు కలిపి అమౌంటు శ్రీకాళహస్తి బ్రాంచ్లో కేకులు కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య ఖాతాదారులతో మేనేజరు గడిపారు. ఖాతాదాలకు శుభాకాంక్షలు చెప్పారు. బ్యాంక్ అభివృద్ధికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో పనిచేసే ఉద్యోగాలు సహకారం కూడా ఉందన్నారు, శ్రీకాళహస్తి దేవస్థానం వచ్చే భక్తులకు వారి సేవలు భక్తులకు సేవలు అందిస్తుంది బ్యాంకులో సిబ్బంది సహకారంతో మరిన్ని సేవలందించేందుకు ముందడుగు వేస్తామని మేనేజర్ ప్రభుత్వ ఉద్యోగస్తులకు బ్యాంకులో ఖాతా చేసుకుని లావాదేవీ చేసిన వారికి ఒక కోటి 20 లక్షలు బీమా ఏదైనా ప్రమాదం జరిగితే ఈ బీమా వర్తిస్తుందని మేనేజర్ ఆల్రెడీ లోపల పెట్టాను సార్ మా సిబ్బంది సహకారంతో తెలియజేశారు.

## బుచ్చిరెడ్డిపాలెం మండలం కాగులపాడు జాతీయ రహదారిపై ప్రమాదం





**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 11.**మలుపు తిరుగుతున్న బైకును వెనక నుంచి మరో బైకు ఢి కొట్టడంతో ఈ ప్రమాదంలో ఇరువు బైకులపై యువకులకు గాయాలు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన పోలీస్ శాఖ సిఐ శ్రీనివాసులు రెడ్డి ఎస్ఐ సంతోష్ కుమార్ రెడ్డి

# సిసిఐ ద్వారా ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న నేతలు



యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 11:**చిలకలూరిపేట : నియోజకవర్గ పరిధిలోని ప్రత్తి పండించిన రైతాంగానికి గిట్టుబాటు ధరలను అందించే కార్యక్రమంలో భాగంగా, బుధవారం ఉదయం 10.30 గంటలకు సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవి కుమార్, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, మాజీ మంత్రి వర్యులు,స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ప్రారంభించనున్నారని వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా తెలిపారు. నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని వెంకట కృష్ణా ఎంటర్ప్రైజెస్ కంపెనీ యందు సదరు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నామని వారు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రత్తి రైతులను దృష్టిలో ఉంచుకుని మరో కొనుగోలు కేంద్రాన్ని కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే కనీస మద్దతు ధర క్వింటాలుకు 8,110/- చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని, సిసిఐ కొనుగోలు కేంద్రాలలో ప్రత్తిని అమ్మదలచుకున్న రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో ఆధార్,పట్టదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలు అందించి కపాస్ కిసాన్ యాప్ నందు స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం ప్రత్తిని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని వారు తెలిపారు. దళారుల చేతిలో మోసపోకుండా, ప్రతి ఒక్క రైతు తమ పంటను సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా మంచి ధరకు విక్రయించుకోవాలని ఈ సందర్భంగా యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వర రావు, యార్డు కార్యదర్శి తిరుపతి రాయుడు రైతులకుఈ తెలియజేశారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**స్వాతంత్ర ఉద్యమంలోను దేశ నిర్మాణంలోను మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాత్ర అజరామం చైర్మన్ షేక్ రఫాని**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 11: చిలకలూరిపేట :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొని అధికారులతో కలసి కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమ సమయంలో దేశానికి ఆయన చేసిన సేవలను , స్వాతంత్రం సాధించిన అనంతరం ఈ దేశ నిర్మాణం లో వారి ప్రతిభ పాటవాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ షేక్ అబ్దుల్ రహీం, మేనేజర్ మొహిద్దిన్ , రాజేంద్ర, సానిటరీ ఇనస్పెక్టర్ సి హెచ్ రమణ రావు, మెప్మా సి వో లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యం గుప్తా అక్రమ వ్యాపారాలన్నీ వెలికి తీయాలి

**విశాఖలో గోమాంసం పట్టివేతతో బాపట్ల పరువును బజారు పాలు చేసిన సుబ్రహ్మణ్యం గుప్తా**

**కూటమి ప్రభుత్వం సుబ్రహ్మణ్యం పై చర్యలు తీసుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోనెపూడి దేవరాజ్**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 11**బాపట్ల టిడిపి ఎమ్మెల్యే అనుచరుడునని బాపట్లలో విస్తృతంగా ప్రచారం చేసుకున్న సుబ్రమణ్యం గుప్త అక్రమ వ్యాపారాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోనెపూడి దేవరాజ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాపట్ల టీడీపీ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రధాన అనుచరుడు సుబ్రహ్మణ్య గుప్తాకు చెందిన విశాఖలోని కోల్డ్ స్టోరేజ్లో లక్షా 89వేల కేజీల గోమాంసం పట్టుబడితే ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందని ప్రశ్నించారు. హిందూ బంధువులు దైవంగా కొలిచే గోవులను వధించి అక్రమ వ్యాపారాలు చేస్తున్న సుబ్రమణ్యం గుప్తా పై చర్యలకు ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందని అభిప్రాయపడ్డారు. సుబ్రహ్మణ్యం గుప్తా కు చెందిన కోల్డ్ స్టోరేజ్లో గోమాంసం పట్టుకోవడంతో బాపట్ల బరువును బజారుకు తీశాడని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఖండించాలని దేవరాజ్ కోరారు.సుబ్రహ్మణ్యం గుప్తా పై ప్రభుత్వం చర్యలు తీసుకునేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు.

# ఎడ్లపాడులో 25శాతం రాయితీపై శనగ విత్తనాల పంపిణీ ప్రారంభం.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 11:** ఎడ్లపాడు : రైతులకు శనగ విత్తనాలను 25 శాతం రాయితీతో అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఏ. హరిప్రసాద్ తెలిపారు.సెనగ జి.జి. 11 రకం విత్తనాల పూర్తి ధర కిలోకు 78 రూపాయలు కాగా, 19.50 రూపాయలు సబ్సిడీగా మంజూరు చేసి, రైతు వాటా 58.50 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆయనవివరించారు. ప్రస్తుతం మొత్తం 95 క్వింటాళ్ల సెనగ విత్తనాలు ఎడ్లపాడు, జాలాది, తుర్లపాడు, సొలస మరియు లింగారావుపాలెం గ్రామాల రైతుసేవా కేంద్రాలలో లభ్యమవుతున్నాయని హరిప్రసాద్ తెలిపారు. రైతుల అవసరాల మేరకు అదనంగా కూడా విత్తన నిల్వను ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జగిరిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుక

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 11:** మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ భారత విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశపు తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 137వ జయంతిని మంగళవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్యం పోరాట చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన మహనీయ నాయకుడని పేర్కొన్నారు. ఆయన గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల వంటి స్వాతంత్ర్య సంగ్రామాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దాదాపు 10 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవిస్తూ దేశ స్వాతంత్ర్యనికి తన జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు.మౌలానా ఆజాద్ గారు 1888



నవంబరు 11న మక్కాలో జన్మించారని తెలిపారు. స్వాతంత్ర్యం తరువాత దేశ తొలి విద్యాశాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించి భారత విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేశారన్నారు. వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, బాలికా విద్యా ప్రోత్సాహం మరియు వృత్తి విద్యా అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1992లో భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రదానం చేసిందని, ప్రతి సంవత్సరం నవంబర్ 11న ఆయన జయంతిని "జాతీయ విద్యా దినోత్సవం"గా దేశవ్యాప్తంగా



జరుపుకుంటారని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఏవో బి. శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఆర్.అహ్మద్ జానీ, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు. శ్రీనివాసరావు, అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు.

# యువతలో స్ఫూర్తి నింపనున్న సర్దార్ 150 యూనిటీ మార్చ్







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 11**

ఈ నెల 13న బాపట్ల లో సర్దార్ 150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర సర్దార్ 150 యూనిటీ మార్చ్ యువతలో స్ఫూర్తి నింపనున్నదని మేరా యువ భారత్ ఉమ్మడి గుంటూరు ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ గుంటూరు మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం వి సి హాల్ లో ఈ నెల 13న బాపట్లలో నిర్వహించనున్న సర్దార్150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర పై విలేకరులు సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమం లో మై భారత్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ 150 యూనిటీ మార్చ్ మేరా యువ భారత్ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు, విభజిత భారతాన్ని ఏకతా సూత్రంలో కట్టిన సర్దార్ పటేల్ నాయకత్వ ఆదర్శాలను "ఏక్ భారత్ %-% ఆత్మనిర్భర్ భారత్" గా యువత తమ జీవన విధానంలో అనుసరించమని ప్రేరేపించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని అన్నారు. అలాగే ఈ యూనిటీ మార్చ్ కార్యక్రమంలో యువత, విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బి జె పి జిల్లా అధ్యక్షులు కే బంగారు బాబు మాట్లాడుతూ సర్దార్ 150 యూనిటీ మార్చ్ మై భారత్ గుంటూరు మరియు బాపట్ల జిల్లా పరిపాలన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల13 ఉదయం 9 :30 గంటలు మునిసిపల్ హై స్కూల్ వద్దనుండి మొదలై డా. బి ఆర్ అంబేద్కర్ స్టాట్యూ వరకు జరగనున్నదని తెలిపారు. అలాగే అక్టోబర్ 6న, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి డాక్టర్ మాన్సుఖ్ మాండవియా భారత్ పోర్టల్ ద్వారా ప్రారంభించిన సర్దార్150 యూనిటీ కాంపెయిన్ లో భాగముగా సోషల్ మీడియా రీల్ పోటీ, నిబంధ రచనా పోటీ మరియు సర్దార్150 యువ నాయకుల

కార్యక్రమం లో పాల్గొని ఎంపికైన 150 మంది విజేతలుకు, జాతీయ పాదయాత్రలో పాల్గొనే అవకాశం కలుగుతుందని తెలిపారు. బి జె పి బాపట్ల జిల్లా జనరల్ సెక్రటరీ కే వి రామకృష్ణ మాట్లాడుతూ యువత ఈ చారిత్రక కార్యక్రమంలో భాగస్వాములై, ఏకతా %-% ఆత్మనిర్భర్ %-% వికసిత్ భారత్ సాధనలో తమ స్ఫూర్తిదాయక పాత్రను చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బాపట్ల జిల్లా ఎన్ ఎస్ ఎస్ నోడల్ ఆఫీసర్ జి కళ్యాణి, బాపట్ల వుమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎం ఏస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె కృష్ణ కుమారి మరియు బి జే పి జిల్లా యువ మోర్చా ప్రెసిడెంట్ ఎన్ మణికుమార్ పాల్గొన్నారు.

# అక్షర్ విద్యా భవన్‌లో ఉచిత నేత్ర పరీక్ష శిబిరం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 11** అక్షర్ విద్యా భవన్ పాఠశాలలో షణ్ముక నేత్రాలయ సౌజన్యంతో విద్యార్థుల కోసం ఉచిత నేత్ర పరీక్ష శిబిరం నిర్వహించారు. నేత్ర వైద్యులు డా. కార్యంపూడి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో సిబ్బంది రాజేష్, ఇందిర శ్రమతో ఈ శిబిరం విజయవంతంగా జరిగింది. దాదాపు 30 మంది విద్యార్థుల్లో చూపు సమస్యలు గుర్తించి వారికి తగిన సూచనలు అందించారు. ఈ శిబిరానికి సెంటిస్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ప్రాయోజకత్వం వహించింది. సంస్థ ప్రతినిధులు వెంకట నారాయణ, జగదీశ్ పాల్గొని విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా కంపెనీ చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు అందజేశారు. డా. వెంకటేశ్వర్లు కంటి సంరక్షణ, శుభ్రత, వ్యాయామాల ప్రాధాన్యతపై విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇచ్చారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరాజు గారు ఆయనను శాలువా, మొమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయురాలు రత్నమాల, ఉపాధ్యాయురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు నగరంలోని అనధికార కట్టడాలపై ఉక్కుపాదం.. కమిషనర్ పులి శ్రీనివాసులు..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 11.**నగరంలో అనధికారిక నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారులు మంగళవారం పాత గుంటూరు, పెద్దపలకలూరు , గోరంట్ల, హిమనీ నగర్, రెడ్డిపాలెం, బ్రాడీపేట ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగించారు..బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ జీవో ప్రకారం 30 ఆగస్టు 2025 తరవాత జిఎంసి పరిధిలో ప్లాన్ లేకుండా నిర్మాణం చేసిన కట్టడాలను తొలగిస్తున్నారన్నారు..జిఎంసి పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ డ్రైవ్ ప్రతిరోజు జరుగుతుందని, నిర్దేశిత అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టాలని, లేనిపక్షంలో కూల్చేస్తామని హెచ్చరించారు.

ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారీగా అనధికార, ప్లాన్ కి విరుద్ధంగా చేస్తున్న నిర్మాణాలను గుర్తించామని తెలిపారు..

# ముఖ్యమంత్రి విజన్.. రాష్ట్ర ప్రగతికి, ఏపీ పారిశ్రామిక పురోగతికి ఆక్సిజన్.. : ప్రత్తిపాటి

- **విశాఖ సిఐఐ సమ్మిట్.. ఏపీలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలకనుంది: ప్రత్తిపాటి**
- **భాగస్వామ్య సదస్సు పెట్టుబడులు, ఒప్పందాలతో యువతకు 7.5 లక్షల ఉద్యోగాలు : ప్రత్తిపాటి**
- **పరకామణి సొమ్ము పప్పుబెల్లాల్లా పంచుకున్నందునే వైసీపీనేతలు విచారణకు అడ్డు తగులుతూ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు : ప్రత్తిపాటి.**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 11:**

చిలకలూరిపేట: ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ రాష్ట్ర ప్రగతికి, జగన్ విధ్వంస, అవినీతి పాలనతో నిర్వీర్యమైన ఏపీ పారిశ్రామిక పురోగతికి ఆక్సిజన్ లా పనిచేస్తోంది. కూటమిప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న విశాఖ సిఐఐ సమ్మిట్.. ఏపీలో పారిశ్రామిక విప్లవానికి నూతన శకానికి నాంది పలకనుంది. సమ్మిట్ తో కలిగే లబ్ధితో రాష్ట్రం ఇన్ ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ సిటీల వృద్ధి, క్వాంటమ్, ఏఐ ఆవిష్కరణల్లో జెట్ స్పీడ్ తో ముందుకెళ్లడం ఖాయం.

**9.8 లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం..**

9.8 లక్షల కోట్ల పెట్టుబడులు రాక.. 410 ఒప్పందాల కార్యరూపం రాష్ట్ర పారిశ్రామిక విప్లవంలో నూతన అధ్యాయమనే చెప్పాలి. మంత్రి లోకేశ్ సమర్థత.. పట్టుదల.. కృషితో పెట్టుబడుల ఆకర్షణలో నవ్యాంధ్రప్రదేశ్ స్వల్పకాలంలోనే అంతర్జాతీయస్థాయిలో అగ్రభాగాన నిలవడం ఖాయం. సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహణతో ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలైన ఇంటికో పారిశ్రామికవేత్త.. 20 లక్షల ఉద్యోగాల కల్పన అమలు దిశగా కీలక ముందడుగు పడనుంది. సదస్సు కేంద్రంగా జరిగే ఒప్పందాల ద్వారా ప్రభుత్వ కృషితో 7.5 లక్షల ఉద్యోగాలు లభించనుండటం రాష్ట్ర యువతకు గొప్ప వరమనే చెప్పాలి. జగన్ దుర్మార్గపాలన పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి దూరంచేస్తే, చంద్రబాబు సుపరిపాలన ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలను ఏపీకి ఆకర్షిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో అడ్డగోలుగా అమలైన జే ట్యాక్స్, అవినీతి, బెదిరింపులతో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాకుండా పోయాయి. ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం కేవలం 5 లక్షల కోట్ల పెట్టుబడులు 5.13 లక్షల ఉద్యోగాల సాధనకే పరిమితమైంది.

**కల్తీ నెయ్యి ఘటనలో తమ పాత్ర లేనప్పుడు వైసీపీనేతలు ఎందుకు విచారణకు సహకరించరు?**

శ్రీవారి లడ్డూ నెయ్యి కల్తీలో తమపాత్ర.. ప్రమేయం లేనప్పుడు వైసీపీనేతలు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు. సిట్ దర్యాప్తును నీరుగార్చేలా నిందారోపణలతో ఎందుకు ప్రభుత్వ విచారణకు అడ్డుతగులుతున్నారు పరకామణి సొమ్ముసహా స్వామివారి ఆస్తుల్ని, ప్రజల కష్టార్జితాన్ని పప్పుబెల్లాల్లా పంచుకున్నారు గనుకే.. వైసీపీనేతలు పదేపదే తితిదేపై, ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఏడుకొండలవాడితో పెట్టుకున్నవారికి పుట్టగతులుండవనేది జగమెరిగిన సత్యం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# వాటర్ షెడ్ మరియు మిషన్ వాటర్ పునరుద్దాన్' కార్యక్రమం... మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 11:**జైత్ అనే గ్రామంలో ఉదయించిన తార జనసేవనే ధ్యేయంగా నింపుకొని సేవ చేస్తున్న ఒక మహా నాయకుడు చౌహన్ మన ముందుకు విచ్చేశారు.కష్టపడే చేతులకు మట్టితో స్నేహం చేసే రైతులకు ఆకాశమంత అభిమానం నింపుకొని విచ్చేసిన ఆడపడుచులకు, నా గుంటూరు ప్రాంత ప్రజలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు.భారతదేశ జనాభాలో 60 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు అలాంటి పరిస్థితుల్లో వర్షం పడితే ప్రజలు ఆనందంగా ఉంటారు.

ఇలాంటి పరిస్థితిని గుర్తించిన విజనరి లీడర్ నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకు వచ్చారు. అలాగే ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆలోచన విధానాన్ని అనుసరించి ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ ను 'అన్నా' అని ఎలా అభిమానంగా పిలుస్తారో.. మధ్యప్రదేశ్ లో చౌహన్ ని "మామ" అని అంత ఆప్యాయంగా పిలుచుకుంటారు. సుదీర్ఘకాలం పాటు రాజకీయంలో కొనసాగుతూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఆయన అందుబాటులోకి తీసుకువచ్చారు. అలాంటి నాయకులు మేము పిలవగానే గుంటూరుకు వచ్చి, గుంటూరుకు ఫండింగ్ ఇచ్చి సహకరిస్తున్నారు. లి 2019 కి ముందు 'మన్ రేగా' పథకం ద్వారా చిన్న చిన్న కాంట్రాక్టులు చేసిన వారికి గతంలో నిధులు ఆపివేస్తే, తిరిగి ఇప్పుడు తీసుకురాగలిగాము. ఇవాళ మేము ప్రారంభించిన వాటర్ షెడ్ పథకం కేవలం నీటి సరఫరాకు మాత్రమే కాకుండా, శరీరానికి నడక అలవాటు చేసే విధంగా, పిల్లలకు వ్యాయామం అందించే విధంగా, అక్కడ చెరువు చుట్టూ 350 కొబ్బరి చెట్లను పెంచి, ఏడాదికి రూ. 3 లక్షలు ఆదాయం అందే విధంగా, గ్రామీణ అవసరాలకు ఆర్థిక వనరుగా ఉపయోగపడేలా అనేక కోణాల్లో దీనిని రూపొందించడం జరిగింది. ఇంతటి మహా కార్యక్రమాన్ని నిర్వహించిన ఐఏఎస్ అధికారులు శశిభూషణ్ , కృష్ణ తేజ , గ్రామీణ అభివృద్ధి అధికారులు, టిడిపి నాయకులు అందరికి ఈ సందర్భంగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ప్రజలకు లబ్ధి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు నెలకు నిత్యావసర సరుకుల ద్వారా రూ. 1200, ఇన్సూరెన్స్ జిఎస్టి జీరో ఖర్చు, వాహనాలపై, వస్తువులపై వేలాది రూపాయల తగ్గిందంటే అది తెలుగుదేశం, బిజెపి కలిసి ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని తీసుకున్న నిర్ణయమే అని గుర్తించాలి.ఇక జగన్ గురించి మాట్లాడాలంటేఆయన అందించిన మందు కల్తీ మనసు కల్తీ మాట కల్తీ చివరకు మనిషి కల్తీనే అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి.

కేంద్రమంత్రి చౌహన్ కామెంట్స్ఖాళీ చేతులతో రావడం ఇష్టం లేదు కాబట్టి మా సోదరులు రూ. 380 కోట్ల నిధులను తీసుకువచ్చి ఈ రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి అందించడం జరుగుతుంది.

నాతోపాటు ఈరోజు కార్యక్రమానికి విచ్చేసినటువంటి మీ అందరి ప్రియమైనటువంటి నాయకులు పార్లమెంట్ సభ్యులు నా తోటి సోదరులు చంద్రశేఖర్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు

మీకు పార్లమెంటు సభ్యులుగా విచ్చేసిన చంద్రశేఖర్ పార్లమెంటులో మాట్లాడితే ప్రతి ఒక్కరు నోళ్లు అప్పగించి చూస్తూ ఉంటారు.

ఆయన అనుసరించే విధానాలు ప్రసంగించే ప్రతి పాయింట్ను ప్రతి ఒక్కరు శ్రద్ధగా వింటుంటారు.మన పార్లమెంటుకు ఇలాంటి ఆణిముత్యాన్ని అందజేసిన మన ప్రియతమా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేయాలి.హిందీ మాట్లాడేటటువంటి చంద్రశేఖర్ మాట్లాడినటువంటి హిందీ ప్రతి ఒక్కరినే ఆలోచింపజేసేలా ఉంది. ఈసారి నేను ఆంధ్రప్రదేశ్ కు వచ్చినప్పుడు కచ్చితంగా తెలుగు నేర్చుకొని వస్తాను. నిన్న ఢిల్లీలో జరిగినటువంటి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఆ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను.

ఈ కారణంగానే ఎంతో ఘనంగా జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని సాదాసీదాగా ప్రజలకు ఉపయోగపడే విధంగా మాత్రమే ఏర్పాటు చేశాం.రైతుకు నేను చేయదగిన సేవను ఒక ప్రార్థనగా భావిస్తాను. ఇక్కడున్న ప్రతి ఒక్క నాయకులు ప్రజలకు సేవ చేయడం కోసమే మాలాగా వచ్చారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి ఒక వరం. అత్యంత బలవంతులు ప్రసిద్ధ వేషనరీ కలిగిన నాయకులు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తీసుకున్న హెల్తీ ఆంధ్ర - హ్యాపీ ఆంధ్ర - వెల్తీ ఆంధ్ర నిజంగా ఎంతో గొప్ప కార్యక్రమం. రైతుల ఆంధ్ర ప్రదేశ్ రైతుల సంక్షేమం కోసం ఈ చౌహన్ ఎప్పుడూ అందుబాటులో ఉంటారు.మిర్చి రైతులు ధరలు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ధరలు పెంచి ఆదుకున్న సమయంలో, మామిడి రైతులను ఆదుకున్న సమయంను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.మంచినీరే మనిషి జీవితమని, మట్టి లేని రైతు జీవితం ఉండదని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నారు. ఆ మాటను నిజం చేస్తూ వెంగళాయపాలెంలో చంద్రశేఖర్ గారు అభివృద్ధి పరిచిన ఈ చెరువు దేశానికి ఆదర్శంగా నిలవబోతోంది. ఇలాంటి చెరువులను పూర్తిగా తీసుకొని భారత దేశవ్యాప్తంగా మరిన్ని నిర్మించబోతు న్నాము.ఇక్కడ ఉన్నటువంటి నా సోదరీమణులందరూ తప్పనులు కావాలని మోదీ, కూటమి ప్రభుత్వం కోరుతుంది.

అందుకు అనుకూలంగానే లక్ పతి దీదీ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది.లక్ పతి దీదీ కార్యక్రమం ద్వారా ప్రతి మహిళా రూ. రెండు లక్షల ఆదాయాన్ని అర్జించే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆంధ్రప్రదేశ్లో ఏ ఒక్క నిరుపేద కూడా కచ్చా ఇళ్లలో ఉండాల్సిన అవసరం లేదు.అందుకు అనుగుణంగా మన ప్రభుత్వం ఒక ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నాము. దీని ద్వారా ప్రతి పేదవాడు పక్కా ఇలలో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నాము.

ఈ ప్రభుత్వంలో రైతుని రాజు చేసేటువంటి కార్యక్రమాన్ని మా ప్రభుత్వం చేపట్టబోతుంది. ఎందుకంటే ఒకే ఒక ఆలోచనతో కాకుండా ఈరోజు ఖర్చులు తగ్గించేటువంటి కార్యక్రమం తో పాటు కార్యక్రమం, అలాగే అనేక విధాలుగా రైతులని కాపాడుకునేటువంటి క్రమంలో ఈ ముందుకు సాగుతోంది. చంద్రబాబు నాయుడు ఆలోచనతో మోదీ గారి సహకారంతో ఈరోజు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతు కూడా మూడు పంటలు వేసుకున్నటువంటి విధంగా చర్యలు తీసుకోబోతున్నారు.

దేశంలో చిన్న, సన్నకారు రైతుల పడుతున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. వారి సంక్షేమానికి, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉంది.మంత్రి కందుల దుర్గేష్ గారి కామెంట్స్.గ్రామీణాభివృద్ధి చేపట్టడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు విచ్చేసిన కేంద్రమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహన్ కి మా ఆంధ్ర రాష్ట్రం తరపున కృతజ్ఞతలుఒక చెరువును అభివృద్ధి పరచి కేవలం అందానికే కాక ప్రజాభియోగంగా, గ్రామ ఆర్థిక వనరుగా, గ్రామ అవసరార్థం వాటర్ స్టోరేజ్ పాయింట్ గా బహుముఖ కోణాల్లో అభివృద్ధి పరచడం సాధారణమైన విషయం కాదు. నీటిని కాపాడుకుంటేనే మనకు భవిష్యత్తు ఉంటుందని ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాం.చెరువుల్లో నీటి ఊట పెరిగి స్థానిక వ్యవసాయానికి పంటల అభివృద్ధికి రైతన్నకి ఉపయోగపడేలా పరిస్థితి మారుతుంది. వర్షం ద్వారా పడేటువంటి నీటిని, చెరువుల్లో నిలువ ఉన్నటువంటి నీటిని ఎప్పటికప్పుడు భద్రపరచుకోగలిగితేనే భవిష్యత్తు బాగుంటుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గా నాయుడు కొన్ని దశాబ్దాల క్రితమే నీటిని జాగ్రత్తపరచుకోవడంలో భాగంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలనే ప్రక్రియకు నాంది పలికారు.ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు సమృద్ధిగా నీటిని అందించే ప్రయత్నం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, గుంటూరు జిల్లా ఇన్చార్జి మినిస్టర్ కందుల దుర్గేష్ , స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ , ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ , గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ , గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి , లిడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు , ఏపీ ఇండస్ట్రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రానం హరిబాబు , ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, కలెక్టర్ తమీం అన్సారియా , పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ కృష్ణ తేజ , డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్ సెక్రటరీ మనోజ్ జోషి , జడ్పీ చైర్మన్ క్రిస్టియానా, బిజెపి జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు, గుంటూరు ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , డిప్యూటీ మేయర్ షేక్ సజీల తదితరులు పాల్గొన్నారు..

## 12,13 తేదీల్లో టీడీపీ కమిటీల వేడుకలు...ఎమ్మెల్యే నసీర్ అహ్మద్..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 11.**పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని, ఈ నెల 12 13 తేదీల్లో టీడీపీ కమిటీల వేడుకలు నిర్వహించబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో పార్టీ నాయకులతో ఎమ్మెల్యే నసీర్ సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ కేడర్ కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ప్రభుత్వ సేవలను దరి చేరిస్తున్నారని చెప్పారు ఈ క్రమంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలపరిచేందుకు కమిటీల్ని ఏర్పాటు చేశామన్నారు. అన్ని కమిటీలతో ఈ నెల 13వ తేదీన ప్రమాణ స్వీకారం చేయించబోతున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని, ప్రజలకు సంతృప్త స్థాయిలో పథకాలను అందిస్తున్నామని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమీ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విధంగా అన్ని హామీలు అమలు దిశగా చర్యలు చేపట్టిందని చెప్పారు. సూపర్ సిక్స్ లో భాగంగా స్త్రీ శక్తి పథకం తో మహిళలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు న్యాయం చేశామని చెప్పారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా పేద మధ్య వర్గాలకు వరాలు అందించమన్నారు. పార్టీ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు 24 గంటలపాటు రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నారని, ఆయన స్ఫూర్తిగా తీసుకొని పార్టీ కేడర్ ముందుకు వెళ్లాలని సూచించారు.

## వృత్తి నైపుణ్య పోటీలకు ఎంపికైన కారంపూడి బ్రహ్మనాయుడు పాఠశాల విద్యార్థులు






**పెన్ పవర్ కారంపూడి నవంబర్ 11:- -** రాష్ట్ర వృత్తి నైపుణ్య పోటీలకు కారంపూడి బ్రహ్మనాయుడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఐ శివ శేషి రెడ్డి గారు తెలిపారు. విద్యార్థులకు వివిధ వృత్తులు నైపుణ్యాల పై విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల ఏడో తేదీన ధూళిపాళ్లలోని లయోలా ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్లో పాఠశాల వోకేషనల్ విభాగాలైన ఐటి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం లోని విద్యార్థులు ఈ పోటీల్లో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలియజేశారు.ఈ విద్యార్థులకి డీఈఓ చంద్ర కళ గారు మరియు జీసీడీవో రేవతి గారి చేతుల మీదుగా బహుమతి అందజేశారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా మంచి ప్రతిభను చూపాలని పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కూడా అభినందించారు.

## ఘనంగా యూనియన్ బ్యాంక్107వ ఫౌండేషన్ దినోత్సవ వేడుకలు.




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 11:**యూనియన్ బ్యాంక్ కర్లపాలెం శాఖ లో 107వ ఫౌండేషన్ దినోత్సవ వేడుకలు మంగళవారం మేనేజర్ కె. మానస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మానస మాట్లాడుతూ 1973 వ సంవత్సరం లో కర్లపాలెం లో యూనియన్ బ్యాంక్ స్థాపించామని, దాదాపు 30000 వేల మంది ఖాతాదారులతో,300 కోట్ల వ్యాపారం కొనసాగుతుంది అన్నారు. ఈ సందర్భంగా రీజనల్ హెడ్ మాధురి, ఎమ్ డి అండ్ సీఈఓ ఆశిష్ పాండే,ఖాతాదారులకు ఫౌండేషన్ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెండు మహేంద్ర భాస్కరరావు పాల్గొని మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1919 లో 4బ్రాంచ్ లతో ప్రారంభించి నేటికి దాదాపు 8621 బ్రాంచ్ లు ,8910 ఏ టి ఎమ్ ల తో దేశం మొత్తం విస్తరించి ఉన్నాయి అన్నారు.చిన్న వృత్తి, వ్యవసాయ దారులకు, చేతి వృత్తుల వారికి, స్వయం సహాయక సంఘాల కు,చిన్న ,పెద్ద పరిశ్రమలకు మొదలైన అనేక రంగాల వాటికి యూనియన్ బ్యాంక్ ఆర్థిక సాయం అందిస్తూ దేశ ఆర్థిక,సామాజిక అభివృద్ధికి కృషి చేస్తుంది అన్నారు.ప్రస్తుత ఎమ్ డి ,సీఈఓ ఆశిష్ పాండే వివిధ రంగాల లో బ్యాంక్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. సిబ్బంది కృషి తోనే బ్యాంక్ నేడు ఇంత స్థాయి కి చేరుకుంది అన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘము అధ్యక్షులు గుండ్రెడ్డి శివ, డిప్యూటీ మేనేజర్ స్రవంతి ,సిబ్బంది శ్రీనివాసరావు, భాను అనీషా,సందీప్,జగదీష్ కుమార్,మహేష్,గోపి,జనకమహారాజ్, ప్రసాద్, జ్యోతి,బ్యాంక్ మిత్రాలు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఉచిత ఇంటిస్థలం : ప్రత్తిపాటి

### స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 11:** చిలకలూరిపేట : పేద, మధ్యతరగతి వర్గాల ఛిరకాల వాంఛ అయిన సొంతింటి కలను నిజం చేయాలన్న ధృఢ సంకల్పంతో కూటమిప్రభుత్వం ఉందని, త్వరలోనే పట్టణాలు, గ్రామాల్లో ఇంటిస్థలం లేనివారిలో అర్హుల్ని గుర్తించి ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. తమ సమస్యలు, ఇబ్బందులు తెలియచేస్తూ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించిన ప్రత్తిపాటి. వాటి పరిష్కారంలో భాగంగా అధికారయంత్రాంగంతో మాట్లాడి, ప్రజలకు త్వరగా న్యాయం చేయాలని సూచించారు.

పట్టణంలో నివాసముండే ఇళ్లులేని 199 పేద కుటుంబాలకు రేపు (బుధవారం) ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను మంజూరు చేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు.

తమకు ఇంటి స్థలాలు కావాలని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తమ కుటుంబీకులకు వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎఫ్ సాయం అందించాలని కోరుతూ పలువురు ప్రత్తిపాటికి అర్జీలు అందించారు. వారి విజ్ఞప్తులు పరిశీలించిన ఎమ్మెల్యే, తప్పక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ అర్జీలను వెంటనే ప్రభుత్వానికి పంపించాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.

అర్జీలు ఇచ్చినవారిని ఉద్దేశించి మాట్లాడిన ప్రత్తిపాటి.. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివాసముండే ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబానికి సొంతిల్లు అందించాలన్న ధృఢసంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వం ఉందని, ఇంటి నిర్మాణానికి జాగా లేని వారికి త్వరలోనే ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామాల్లోని వారికి 3 సెంట్లు, పట్టణాల్లోని వారికి 2 సెంట్ల స్థలం మంజూరు దిశగా ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించిందన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా అమలుచేసిన జగనన్న కాలనీలు, సెంటు పట్టాల పంపిణీలోని అవకతవకల్ని సరిచేసి, అర్హులకు న్యాయం చేస్తుందన్నారు. గతంలో టీడీపీప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలు పొందిన లబ్ధిదారులు వాటిలో నివాసం ఉండకుండా నిరుపయోగంగా ఉంచడంపై స్పందించిన ప్రత్తిపాటి.. ఇళ్లు పొంది వాటిని సద్వినియోగం చేసుకోని వారి రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు చెప్పారు. లబ్ధిదారులు తమకు అప్పగించిన ఇళ్లలో నివాసం లేకుంటే. వారి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, వాటిని అర్హులైన ఇతరులకు కేటాయించనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి ప్రత్యేక రైలులో సామాన్య భక్తులకు జనరల్ భోగిలేవి..రాచకొండ లక్ష్మయ్య..






**???పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 11.**తిరుపతి ప్రత్యేక రైలులో సామాన్య భక్తిలకుజనరల్ బోగీలేవు కదా?? ప్రతి ట్రైన్ కి నాలుగు బోగీలు ఇవ్వాలని లక్ష్మయ్య కోరారు,ఈ సమావేశం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పత్రిక పూర్వకంగా తెలుపుతున్నాను రైల్వేబోర్డు వారికి ధనిక వర్గాల వారే తప్ప నిరుపేద వర్గాల వారు అస్సలు కనిపించరా.స్పెషల్ ట్రైన్ లో వెళ్లి తిరుమల శ్రీవారిని దర్శించుకునే భాగ్యం నిరుపేద భక్తులకు లేదా??.తిరుపతి స్పెషల్ ట్రైన్ లో జనరల్ బోగీలు ఏర్పాటు చేయండి కేంద్ర రైల్వే శాఖ మంత్రి నీ కోరుతున్నాను, రైల్వేబోర్డు వారికి ప్రజా ప్రతినిధులకు పత్రికా ప్రకటన ద్వారా తెలియపరుస్తున్నానుప్రజాసంఘాల నేత లక్ష్మయ్య విజ్ఞప్తి చేశారు

ఈర్నో ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నుంచి ప్రతి సోమవారం తిరుపతి బయలుదేరే ప్రత్యేక రైల్లో స్లీపర్ జనరల్ నాలుగు బోగీలను ఏర్పాటు చేయాలని రైల్వే బోర్డువారిని ప్రజాప్రతినిధులను విజ్ఞప్తి చేస్తున్నామని లక్ష్మయ్య అన్నారు,ఈ ట్రైన్ కు 19 థర్డ్ ఏసి బోగీలు ఏర్పాటు చేశారని సాధారణ మధ్యతరగతి ప్రయాణికులు తిరుపతి వెళ్లేందుకు స్లీపర్ జనరల్ భోగీలు లేక పోవడం దురదృష్టకరమని లక్ష్మయ్య ఆవేదన వ్యక్తు చేశారు ,రైల్వే బోర్డు అధికారులకు ధనిక వర్గాల వారే కనిపిస్తున్నారా సామాన్య మధ్యతరగతి వర్గాల వారు కనిపించడం లేదా?? అని లక్ష్మయ్య ప్రశ్నించారు, సామాన్య నిరుపేద భక్తులు కూడా ఈ స్పెషల్ ట్రైన్ లో తిరుపతి వెళ్లే భాగ్యం కల్పించాలని లక్ష్మయ్య అన్నారు ఈ సమస్యపై రైల్వే బోర్డు అధికారులు ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి వెంటనే తిరుపతి ప్రత్యేక ట్రైన్ లో జనరల్ బోగీలు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లక్ష్మయ్య విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు

## సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి, నాణ్యత లేకుంటే బిల్లులు చెల్లింపబడవు కమిషనర్ పులి శ్రీనివాసులు.





???**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 11:**మంగళవారం కమిషనర్ పట్టాభిపురం, స్తంభాల గరువు, లక్ష్మీపురం తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు ప్రమాణాలు పాటిస్తూ చేపట్టాలని, పనులను ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే ఎమినిటి కార్యదర్శి, ఏఈలే భాద్యత వహించాలన్నారు. ఏఈల వారీగా టెండర్ పొంది పనులు ప్రారంభించని వాటి వివరాలు ఇవ్వాలని, వాటికి సంబందించిన కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి, రద్దు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సిసి డ్రైన్, రోడ్లను క్యూరింగ్ సక్రమంగా చేయాలన్నారు. అనంతరం లక్ష్మీపురంలో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసిన భవనాన్ని పరిశీలించి, కొలతలు తనిఖీ చేసి, నిర్దేశిత ప్లాన్ మేరకు నిర్మాణాలు చేయాలని, ర్యాంప్ లు రోడ్ల మీదకు రాకుండా చూడాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. నిర్మాణ అనంతరం కాకుండా నిర్మాణ సమయాల్లోనే పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులు నిర్మాణాలు ప్లాన్ మేరకు చేస్తున్నారా లేదా అని తనిఖీలు చేయాలన్నారు.పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన

**ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్**



మండల కేంద్రమైన కారంపూడి మండలంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కార్తీక మాస వనసమరాధన మంగళవారం ఘనంగా జరిగింది. కారంపూడి మండలంలోని పేట సన్నీ గండ్ల గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో నల్లమల్ల అడవుల్లో వెలిసిన స్వయంభు శ్రీ సింగరెట్ల లక్ష్మీనరసింహస్వామిని రెవెన్యూ అధికారులు దర్శించుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు రెవెన్యూ సిబ్బంది తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది ఐక్యతతో కార్తీకమాస వనసమరాధన కార్యక్రమం చేయటం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఎన్ని పనులు ఉన్నా పని ఒత్తిడి ఉన్న అందరూ ఒక చోటకి చేరి ఇలాంటి కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అధికారులు-సిబ్బంది అనే వ్యత్యాసం లేకుండా ప్రశాంతమైన దేవాలయాల్లో వనసమరాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం మంచిదని అన్నారు. రెవిన్యూ సిబ్బంది విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విద్యాసాగర్, మండల సర్వేయర్ సులేమాన్ ఖాన్, ఆర్ ఐ శ్రీనివాసరావు, మండల వీఆర్వోలు పసుపులేటి సైదులు, శీను నాయక్, జీవాల నాయక్, రామకృష్ణ ,రోహిణి ,శివశంకర్, కోటేశ్వరరావు ,వీఆర్ఏలు, నౌకర్లు కార్యాలయ సిబ్బంది గ్రామ సర్వేలు అందరూ పాల్గొన్నారు

## రోడ్లను ఆక్రమిస్తూ వాహనాలు నిలిపితే జరిమానాలు తప్పవు

**బాపట్ల పట్టణ సిఐ రాంబాబు**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 11:** బాపట్ల పట్టణ ప్రధాన రహదారులలో రోడ్లను ఆక్రమిస్తూ వాహనాలు నిలిపితే జరిమానాలు తప్పవని బాపట్ల పట్టణ సిఐ రాంబాబు అన్నారు. బాపట్ల పట్టణంలో మంగళవారం పట్టణ సిఐ రాంబాబు ,ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బందితో కలిసి ప్రధాన రహదారుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు . ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ...బాపట్ల పట్టణంలో ప్రధాన రహదారులలో రోడ్లను ఆక్రమించి వాహనాలు నిలపరాదని అట్లు నిలిపిన వాహనాలకు జరిమానా విధించబడుతుందని సీఐ అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనదారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అదేవిధంగా పట్టణంలో అతివేగంగా వాహనాలు నడుపుకుంటూ వెళ్లరాదని యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్కు అంతరాయం కలిగించే విధంగా రోడ్లపై నిలిపిన వాహనాలకు సీఐ జరిమానా విధించామని అన్నారు. ఎస్ఐ విజయ్ కుమార్, మరియు సిబ్బంది సీఐతో ఉన్నారు.

## నవంబర్ 26 న రైతు ,కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ పరిపాలన పై నిరసన కార్యక్రమం..

**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 11.**రైతు, కార్మిక సంఘాల పిలుపు: మంగళవారం బ్రాడీపేట లోని పిఎల్ రావు భవన్లో రైతు ,కార్మిక సంఘాల జిల్లా ఐక్య కార్యాచరణ సమావేశం జరిగింది .ఈ సమావేశం సిఐటియు జిల్లా కార్యదర్శి దండా లక్ష్మణ నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ కార్మిక, రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా, రైతులు ఆత్మహత్యలకు పాల్పడే విధంగా మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకురావడం,ఆ చట్టాలను విరమించుకునే అంతవరకు సంవత్సరం పాటు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టిన సంగతి అందరకి తెలిసిన విషయమే .




అయితే నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డి దారిలో కొత్త చట్టాలతో దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ప్రయత్నం చేస్తున్నాడు. అదేవిధంగా నాలుగు లేబర్ కోడుల పేరుతో కార్మిక హక్కులను హరించే విధంగా కొత్త చట్టాలతో కార్మికుల పని దినాలను ఎనిమిది గంటల నుండి 13 గంటల వరకు పెంచారు అన్నారు. మహిళలు కూడా రాత్రిపూట పని వేళలు ఉండే విధంగా చట్టాలు రూపొందించడం జరిగిందన్నారు. దేశ సంపదను సృష్టించే కార్మికులు, రైతులు శ్రమను దోచుకొని పెద్దపెద్ద పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్రం బిజెపి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు .విదేశాల నుంచి ఎటువంటి పన్నులు లేకుండా భారతదేశానికి దిగుమతి అయ్యేవిధంగా రూపకల్పన చేశారన్నారు. పాడి పరిశ్రమ , మత్స్య పరిశ్రమను ,దేశవాలి పంటలను దెబ్బతీసి, భవిష్యత్తులో ఆహార గింజల కొరత ఏర్పడే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు.ఈ దుర్మార్గ పరిపాలనకు దేశములోనే వ్యవసాయ రంగంపై ఆధారపడే ప్రజానీకం అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు, అసంఘటత కార్మికులు వ్యతిరేకంగా మోడీ పీఠాన్ని బద్దలు చేయాలన్నారు. కావున ఈనెల 26వ తేదీన దేశవ్యాప్త పిలుపులో భాగంగా జరగనున్న జిల్లా కేంద్ర నిరసన కార్యక్రమాన్ని రైతులు, కౌలు రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికులతో పాటు ప్రజానీకం పాల్గొనాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కంచుమాటి అజయ్ ,ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ ,రైతు కూలి సంఘం నాయకులు వేల్పూరి నరసింహారావు, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఏఐఎఫ్టియు నాయకులు కూరపాటి రంగారావు ,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంజుల విటల్ రెడ్డి,కే. జగన్నాథం ,రైతు కూలీ సంఘం నాయకులు భాస్కరరావు , ఏఐవైఎఫ్ నాయకులు జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు..

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో వేడుకలు..







**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 11.**
గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకొని, ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముస్లిం మైనారిటీ నాయకులు మరియు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర సమరయోధుడు మాత్రమే కాకుండా, భారతదేశపు మొదటి విద్యా మంత్రిగా దేశ విద్యా రంగానికి బాటలు వేసిన మహానుభావుడు. విద్యే సాంఘిక సమానత్వానికి మూలం అని విశ్వసించి, తన జీవితాన్ని దాని కోసం అంకితం చేశారు. ఆయన చూపిన మార్గం మనందరికీ స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అధికారంలో ఉన్నప్పుడు కూడా భారతరత్న అవార్డును వినయంగా తిరస్కరించడం ఆయన వినమ్రతకు నిదర్శనమని, ఆయన హిందూ%-%ముస్లిం ఐక్యతకు కృషి చేసి 'భారత ఐక్యత'కు పునాది వేశారన్నారు. మైనారిటీ సోదర, సోదరీమణులు, యువత విద్యారంగంలో ముందుకు సాగాలని, సమాజ ఐక్యత కోసం అబ్దుల్ కలాం ఆజాద్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు, ఎన్డీయే కూటమి ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ నగర ప్రముఖుల సమ్మేళనం కార్యక్రమం..

పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 11.
స్థానిక ఎల్విఆర్ క్లబ్ నందు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ మరియు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ విచ్చేశారుబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివి మాధవ్ కామెంట్స్కేంద్ర వ్యవసాయ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి చౌహన్ 15సం. లు ముఖ్యమంత్రి,రెండు సార్లు కేంద్ర మంత్రిగా చేసిన శివరాజ్ సింగ్ చౌహన్ రావడం సంతోషం.ఆత్మ నిర్బర్ భారత్ పేరుతో నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో వందేమాతరం గీతం150స%శ%. వేడుకలు.వందేమాతర గీతం తో దేశాన్ని గతంలో కొంతమంది నేతలు ముక్కలు చెక్కలు చేశారు.స్వదేశీ జాగరణ పేరుతో భారత దేశం ఆర్థిక ప్రణాళికలు, సంస్కృతి సంప్రదాయాలు కాపాడటమే ధ్యేయంగా పనిచేస్తున్నాము.భారత్ టెక్నాలజీని ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఘనత సాధించిన దేశం.మహిళలకు దేశవ్యాప్తంగా ఎన్నో పథకాలు అందించే దిశగా బీజేపీ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో దూసుకుపోతుంది.శివరాజ్ సింగ్ చౌహన్ కేంద్ర మంత్రి కామెంట్స్.దేశంలో ప్రతిపక్షాలు ఓడిపోయిన ప్రతి సారి ఓటు చోరీ అని మాట్లాడటం పరిపాటిగాఆనవాయితీ చేసుకుంది...దేశం మొత్తం ఒకేసారి జరిగితే ఎంతో ఆర్థిక ప్రగతి ఎంతో మిగులుతుంది.. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి బీజేపీ కిసాన్ మోర్చా వారు మెమోరాండం ఇచ్చారు.మొందా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు కేంద్ర ప్రభుత్వం అడుకుంటూనే వుంది.
వందేమాతరం గీతం అడ్డుపెట్టుకొని భారత దేశాన్ని కాంగ్రెస్ పార్టీ ముక్కలు చేసింది.ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం అందరూ మన వాళ్లే అనే నినాదంతో మేము ముందుకు వెళుతున్నాముభారతదేశం లోని మొత్తం ప్రజలు వసుధైక కుటుంబంగాకలసి మెలసి జీవిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఏ కార్యక్రమంలో మొదలుపెట్టిన్నా వందేమాతరం గీతంతో మొదలుపెట్టడం చూస్తే ఎంతో ఆనందంగా ఉంది.చంద్రబాబు నాయుడు విజనరి ఉన్న నాయకుడు అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ లో హైటెక్ సిటీ నిర్మించి ప్రపంచం మొత్తం తొంగి చూసే విధంగా చేశారు.నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో అభివృద్ధి కార్యక్రాలమలతో పరుగులు పెడుతుంది ఆంధ్రప్రదేశ్.ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైనిక శక్తి ఎలావుంటుందో రుచి చూపించింది.ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కూటమి తరపున చంద్రశేఖర్ పెమ్మసాని మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు ముక్కుపిండి తీసుకువస్తున్నారు.చంద్రశేఖర్ ఢిల్లీకి వచ్చాడు అంటే ఏదోఒక పథకంపై ఆంధ్రప్రదేశ్ కోసం అందరి మంత్రుల బృందం న్నీ కలుస్తాడు.ఓటు చోరీ అనడం కూడా రాని నేతలు దేశంలో ఉండటం చూస్తే సిగ్గుపడాల్సి వస్తుంది. పవన్ కళ్యాణ్ ఏపీలో ఒక విశిష్టమైన రాజకీయ నాయకులు ఉన్నారనడంలో సందేహం లేదు.దేశంలో ప్రతి సారి ప్రతిపక్షాలు ఓడిపోవడం ఓటు చోరీ చేసారని అనడం ఆనవాయితీగా మారింది. ఈ ఈచిన్నమనసు ఉన్నవాళ్లే ఇది నాది అది నీది అనే భావనతో ఉంటారు. పెద్దమనసు ఉన్న వాళ్లకు ప్రపంచమంతా అందరిదీ అనే భావన ఉంటుంది. అదే





వసుధైవక కుటుంబం అనే హిందూత్వ భావన. అందరూ బాగుండాలి, అందరికీ శుభం జరగాలి అనేదే వందేమాతర గీతం అర్ధంఆ గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రతి కార్యక్రమానికి ముందు పూర్తి వందేమాతర గీతాన్ని ఆలపించాలి. మోదీ అధ్వర్యంలో గౌరవమైన, సంపన్నమైన, శక్తివంతమైన బారతదేశ నిర్మాణం జరుగుతోంది. అటల్ బిహారీ వాజ్ పేయి ప్రధాని గా ఉన్నప్పుడు అణుపరీక్షలతో భారత దేశం ప్రగతిదిశగా పయనించింది. మోదీ ప్రధాని అయిన తరువాత ఆ అభివృద్ధి మరింత వేగం పుంజుకుంది. కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నప్పు డు ఆంధ్రప్రదేశ్ ఎలా ఉందో మీకు తెలుసు, వైద్య కళాశాలలు ఎన్నున్నాయో మీకు తెలుసు. రాష్ట్రం, దేశం కూడా నాశనం అయింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ ముఖ్య మంత్రిగా హైటెక్ సిటీ నిర్మించి, అభివృద్ధి కి సరికొత్త నిర్వహచనం చెప్పారు. ప్రస్తుతం భారత దేశం ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగింది. మనపై అధికారం చేసిన దేశాలు కూడా వెనక్కి వెళ్లిపోయాయి. త్వరలోనే మూడవ ఆర్థిక శక్తిగా ఎదుగుతాము.
ట్రంప్ వేసే సుంకాలకు భారత్ వెరిచేది లేదు.దేశ హితమే ప్రధమం, రైతుల హితమే ప్రధమం అన్నదే మోదీ నినాదం. ఆ విధానం చూసి ట్రంప్ కూడా మళ్లీ మాట మార్చి, భారతదేశంలో పర్యటిస్తానంటు న్నాడు. అమెరికా ద్వారాలు మూస్తే, ప్రపంచంలోని మిగిలినన దేశాల తలుపులు మన వ్యాపారం కోసం తెరుచుకుంటాయి. భారత్ అభివృద్ధ పథంలో పయనిస్తుంది. ఢిల్లీ బాంబు పేలుడు పై ప్రధాని స్పందిస్తూ, మనం ఎవరిజోలికీ వెళ్లమని, మన జోలికి వస్తే వదలమని స్పష్టం చేశారు. ప్రధాని నేతృత్వంలో వికసిత్ భారత్ నిర్మాణం జరుగుతోంది. మనం ఎవరిమీదా ఆధారపడం మంగళయాన్ ప్రారంభమౌతోంది. సైనిక రంగంలో మనం ఆత్మనిర్భర్ అవుతున్నాము. బ్రహ్మోస్ క్షిపణిని ప్రపంచోంలోని అనేక దేశాలు కోనబోతున్నాయి. సెమీ కండక్టర్లు కూడా మనం తయారుచేస్తున్నాము. మనం మన కాళ్లమీదే నిలబడాలని ప్రధాని పిలుపునిచ్చారు. మన దైనందిన జీవితంలో వినియోగించే వస్తువులు మన దేశానివే అయి ఉండాలని ప్రధాని ఇచ్చిన పిలుపును ప్రతి ఒక్కరూ ఆచరించాలి. మంగళగిరి చీరలు వంటివి ఎంతో అధ్భుతమైన వస్తువులు. మన దేశంలో దేనికీ కోరతలేదు. ముఖ్యంగా నూతన ఆలోచనలు ఉన్న యువతపెమ్మసాని చంద్రశేఖర్ కూడా ఎన్నో సంవత్సరాలు అమెరికా వెళ్లి మళ్లీ స్వదేశానికి సేవ చేస్తున్నారు. తోమ్మదివేల కోట్ల టర్నోవర్ తో ఉన్న పెమ్మసాని ఎంతో వినమ్రంగా అందరికీ ఆదర్శంగా ఉంటారు. మనం దిగుమతుల ద్వారా మన సోమ్మును బయటికి పంపటం ఆపాలి. ప్రతిదీ మనమే తయారు చేసుకోవాలి. పప్పులు, చిరుధాన్యాలు మనం బయటినుండి తెప్పించుకుంటున్నాము. మనమే ఎందుకు పండించుకోకూడదు.
రైతులు వీటిని ఎంత పండించినా మద్దతు ధరతో కోనటానికి మోదీ సర్కారు సిద్ధంగా ఉంది. బీహార్ లో ఎన్.డి.ఏ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. ఓడే ప్రతిచోటా ఓటు దోంగతనం అంటూ ఆరోపణలు చేస్తున్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ జోడీ ఒక అద్భుతం. మోదీ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, మంచి కోసమే పనిచేస్తుంది. అదే బీహార్ లో గెలిపిస్తుంది. మహారాష్ట్ర, జార?ండ్ వంటి ఎన్నికల తరువాత మళ్లీ ఢిల్లీ వంటి ఎన్నికలు వచ్చాయి. ప్రతి సంవత్సరం రెండుసార్లు ఎన్నికలు రావటం వల్ల ఎంతో ఖర్చు పెరుగుతుంది.
ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికలకు సిద్ధమౌతూనే ఉంటుంది. అందువల్ల ఎంతో సమయం, ధనం వృధా అవుతోంది. అదే సమయం, ధనం ప్రజలకోసం వినియోగిస్తే ఎంతో లాభం ఉంటుంది. ప్రతి సంవత్సరం సుమారు నాలుగు నుండి ఏడు లక్షలకోట్ల రూపాయల ప్రజాధనం ఎన్నికలకు వెచ్చిస్తున్నాము. అధికారులందరూ ప్రజాసేవ వదిలి ఎన్నికల నిర్వహణలో ఉంటారు. సమయం వృధా అవుతుంది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వల్ల అభివృద్ధి పనులన్నీ ఆగిపోతుంటాయి. ఎన్నికలలో పాత వాహనాలు వాడటం వల్ల కాలుష్యం పెరుగుతుంది. అయిదేళ్లలో ఒకేసారి లోక్ సభ, విధాన, సభ, అసెంబ్లీ ఎన్నికలు వస్తే ఎంత సమయం, డబ్బు ఆదా అవుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని మోదీ కోరుకుంటున్నారు. ఈ రోజు వెంగళాయపాలెంలో నిర్మించిన చెరువు దేశానికే ఆదర్శం. జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగోతు రమేష్ నాయుడు, మట్టా ప్రసాద్, ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టుబాకో చైర్మన్ చిడిపోతు యశ్వంత్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూపూడి రంగరాజు, ఎడ్లపాటి స్వరూప రాణి, ఈదర శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, కొత్తూరు వెంకటసుబ్బారావు, దారా సాంబయ్య, యామిని శర్మ, పల్నాడు జిల్లా ఇన్చార్జి కొక్కెర శ్రీనివాస్ యాదవ్, నెల్లూరు జిల్లా ఇన్చార్జి గాజుల వెంకయ్య నాయుడు, భీమినేని చంద్రశేఖర్, డాక్టర్ ఉమాశంకర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, చరక కుమార్ గౌడ్, వైవీ సుబ్బారావు జిల్లా ప్రధాన కార్యదర్శిలు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, లాయర్లు, డాక్టర్లు, చార్టెడ్ అకౌంటెంట్స్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఇంజనీర్లు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు

## వైజాగ్ కు ఐటీ కంపెనీల క్యూ




**విశాఖపట్టణం, నవంబర్ 11, పెన్ పవర్:** : విశాఖపట్నం ఐటీ హబ్‌గా, ఏఐ సిటీగా రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంది. గూగుల్, టీసీఎస్ వంటి సంస్థలు రాకతో నగరంలో స్థిరాస్తికి డిమాండ్ పెరిగింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాయి. ఈ నెల 14-16 తేదీల్లో వైజాగ్ ప్రాపర్టీ ఫెస్ట్-2025 స్థిరాస్తి రంగంపై అవగాహన కల్పించనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాగరతీర నగరం విశాఖపట్నంపై ఫుల్ ఫోకస్ పెట్టింది. నగరాన్ని ఐటీ హబ్‌గా, ఏఐ సిటీగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీలతో పాటుగా మరొకొన్ని సంస్థలు విశాఖపట్నంలో కంపీనలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి. మరికొన్ని ఐటీ కంపెనీలు కూడా విశాఖపట్నంవైపు చూస్తున్నారు. గత నెలలో గూగుల్ డేటా సెంటర్ ఎంవోయూతో విశాఖపట్నం దశ తిరిగింది. విశాఖపట్నం కేంద్రం ఐటీ కంపెనీలు, పర్యాటక, సేవారంగ సంస్థలు త్వరలోనే కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. ఈ క్రమంలో చాలామంది నగరంలో స్థిర నివాసం కోసం చూస్తున్నారు. నగరంలో రియల్ బూమ్ వచ్చింది.. స్థిరాస్తి రంగం కూడా నగరానికి అన్ని వైపులా విస్తరిస్తోంది.విశాఖపట్నంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతుండటంతో, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో ప్రారంభం కానుండటంతో, ప్రజలు స్థిరాస్తి రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడానికి స్థిరాస్తి రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. దీంతో ఉత్తరాంధ్రలో నిర్మాణ రంగం పుంజుకుంది.. రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగింది. నగరంలో అన్ని ప్రాంతాల్లోనూ కొత్త నిర్మాణాలు ఊపందుకున్నాయి. ప్రస్తుతం అపార్టుమెంట్లలో పది వేలకు పైగా ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధరలు రూ.35 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉన్నాయి. విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతోంది. సొంతంగా ఇల్లు కట్టుకోవాలనుకునే వారి కోసం ఉత్తరాంధ్రలో 50 వేలకు పైగా ఖాళీ స్థలాలు సిద్ధంగా ఉన్నాయి. నరెడ్కో (జాతీయ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) గుర్తింపు పొందిన పలువురు బిల్డర్లు, అందుబాటు ధరల్లో గృహ సముదాయాలను నిర్మిస్తున్నారు.విశాఖపట్నంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో వైజాగ్ ప్రాపర్టీ ఫెస్ట్-2025 పేరుతో ఒక ప్రత్యేకమైన స్థిరాస్తి ప్రదర్శన జరగనుంది. నరెడ్కో ఆధ్వర్యంలో గాదిరాజు ప్యాలెస్‌లో జరిగే ఈ కార్యక్రమంలో, సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు వచ్చే దేశ, విదేశీయులకు విశాఖపట్నం స్థిరాస్తి రంగంపై సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రదర్శనలో వివిధ రకాల ప్రాజెక్టుల వివరాలను పండగ వాతావరణంలో అందించనున్నారు. ఈ వైజాగ్ ప్రాపర్టీ ఫెస్ట్-2025లో భాగంగా, జీఎంఆర్ ఆధ్వర్యంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నమూనాను ఒక భారీ స్టాల్‌లో ప్రదర్శిస్తారు.అలాగే, భోగాపురం ఏరియా డెవలప్‌మెంట్ కింద ఆ పరిసర ప్రాంతాల్లోని స్థిరాస్తి ప్రాజెక్టులను కూడా పరిచయం చేస్తారు. వీఎంఆర్డీఏ, మెట్రో ప్రాజెక్టులకు కూడా ఈ ప్రదర్శనలో ప్రత్యేక స్థానం కల్పించారు. ప్రతి గంటకు లక్కీ డ్రాలు నిర్వహిస్తారు. ఈ డ్రాలలో బైకుల్ని బహుమతులుగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ, యూబీఐ, ఎల్ఐసీ, బ్యాంకు ఆఫ్ బరోడా వంటి ప్రముఖ బ్యాంకులు పాల్గొంటున్నాయి. ప్రదర్శనలో 60కి పైగా స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు.ఈ ప్రదర్శన ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఇళ్లు మాత్రమే కాదు విశాఖపట్నంలో భూముల్ని కొనుగోలు చేసేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే చాలామంది నగరంలో భూముల కొనుగోలు చేయగా.. మరికొందరు కొనుగోలు చేసే పనిలో ఉన్నారు. విశాఖపట్నంలోని గాజువాక, పెందుర్తి, భీమిలి, ఆనందపురం, మధువాడ, అక్కయ్యపాలెం వంటి చాలా ప్రాంతాల్లో భూములకు డిమాండ్ పెరిగింది. అలాగే నగరంలోని పలు ఫ్లాట్లు కొనుగోలు చేసేందుకు జనాలు ఆసక్తి చూపిస్తున్నారు. మొత్తానికి విశాఖపట్నంలో భూమి, ఫ్లాట్లు ఉంటే చాలు వాళ్ల పంట పండినట్లే.

## అన్నవరంలో తిరుమల తరహా సేవలు

**కాకినాడ, నవంబర్ 11, పెన్ పవర్:** తిరుమల తరహాలోనే అన్నవరం సత్యదేవుని ఆలయంలోనూ భక్తులకు సేవ చేసే అవకాశం కల్పిస్తున్నారు. కార్తీక మాసం సందర్భంగా 5,225 మందికి పైగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రతిరోజూ సుమారు 200 మంది వాలంటీర్లు అన్నదానం, క్యూలైన్ల నిర్వహణ వంటి పనుల్లో తోడ్పడుతున్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనుకునేవారు ఆలయ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆలయం, అనుబంధ ఆలయాలలో భక్తులు సేవ చేసే అవకాశం కల్పిస్తోంది టీటీడీ. ఇదే తరహాలో రాష్ట్రంలో ప్రధాన ఆలయాల్లో కూడా సేవకు అవకాశం కల్పిస్తోంది. అన్నవరం సత్యదేవుని ఆలయంలో కూడా సేవలందించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఏకంగా 5,225 మంది ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం విశేషం. ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో ప్రతిరోజూ సుమారు 200 మంది వాలంటీర్లు సేవలు అందిస్తున్నారు. భక్తులు 25, 50, 100 మందితో బృందాలుగా ఏర్పడి సేవలు అందిస్తున్నారుఈ వాలంటీర్ల సేవలు అన్నవరం ఆలయ నిర్వహణకు ఎంతో తోడ్పడుతున్నాయి. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో వీరి పాత్ర కీలకం. అధికారులు వీరిని ఆలయ ప్రధాన సేవలు, అన్నదానం, భక్తులకు మంచినీటి సరఫరా, క్యూలైన్లలో సేవలందించేందుకు కేటాయిస్తున్నారు. బృందాలుగా ఏర్పడిన వాలంటీర్లకు వారి విధుల గురించి ముందుగానే తెలియజేస్తున్నారు. రోజువారీ పనులు, భక్తుల రద్దీ, పండుగల సమయంలో అవసరమయ్యే వాలంటీర్ల సంఖ్యను అధికారులు అంచనా వేసి, ఆ మేరకు వారికి సమాచారం అందిస్తారు. దీనివల్ల సేవా కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయి. రాబోయే రోజుల్లో సేవకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.అన్నవరం సత్యదేవుడి ఆలయంలో భక్తులకు సేవ చేయాలనుకునే సేవకులు ఆలయం వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఆసక్తి ఉన్న తెలుగు రాష్ట్రాల భక్తులు వెంటనే.. %ఫ్ట్రజా:///ష్ష్ష.ఖఅఖుఝుతీఖుఎ నవఝుర్ష్ఖుఅఖుఎ.ఎశీఎ% వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి. అక్కడ %హావఝు =వస్త్రుఅర్‌తీఖ్‌అశీఅ% ఆప్షన్‌పై క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకుంటే సరిపోతుంది. 'భక్తులు సేవ పేరు, ఎన్ని రోజులు, బృందాలుగా, వ్యక్తిగతంగా సేవ చేస్తారా, ఎందరు సభ్యులు, అన్నదానం, రద్దీ' తదితర అంశాలు.. ఎక్కడ సేవ చేయాలనుకుంటున్నారో కూడా సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. టీమ్ ప్రతినిధి ఫోటో, ఐడీ కార్డు, పేరు, డేట్ ఆఫ్ బర్త్, వయసు, మొబైల్ నంబర్, ఫిట్‌గా ఉన్నారా లేదా, అడ్రస్ వంటి పూర్తి వివరాలు నమోదు చేయాలి. టీమ్‌లుగా సేవ చేయాలనుకుంటే కనుక.. టీమ్ సభ్యుల పేర్లు, వివరాలు తెలియజేయాల్సి ఉంటుంది. భక్తులు నమోదు చేసిన వివరాలు పరిశీలించిన అనంతరం ఆలయ గుర్తింపుకార్డు అందజేస్తారు. భక్తులకు సేవ చేయాలనుకునే సేవకులు నేరుగా ఆలయానికి వచ్చి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలియజేశారు. భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అన్నవరం మాత్రమే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన ప్రధాన ఆలయాల్లో కూడా ఇలాగే సేవకులుగా సేవ చేసేందుకు భక్తులు ముందుకు వస్తున్నారు.

# 35 శాతం ఎమ్మెల్యేలు గీత దాటేసారా

**విజయవాడ, నవంబర్ 11 పెన్ పవర్:**



తెలుగుదేశం పార్టీ నలభై ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉంది. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలో క్రమశిక్షణ కట్టు తప్పుతుంది. కొత్త వాళ్లను ఎంపిక చేయడం తాను చేసిన తప్పా? అన్న చంద్రబాబు చేసిన వ్యాఖ్యల్లో కొంత మాత్రమే నిజముంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలోనూ ఎన్టీఆర్ ఎందరో కొత్త వాళ్లకు రాజకీయంగా అవకాశం కల్పించారు. అప్పుడు కూడా పార్టీ లైన్ ఎవరూ దాటే ప్రయత్నం చేయలేదు. 1995లో చంద్రబాబు పార్టీని తన చేతుల్లోకి తీసుకున్న తర్వాత కూడా తటస్థులంటూ కొత్త వారికి టిక్కెట్లు ఇవ్వడం జరిగాయి. ఆ ప్రయోగమూ విఫలం కాలేదు. కానీ ఎన్నడూ లేని విధంగా ఈసారి మాత్రం ఎమ్మెల్యేలు అందులోనూ కొత్తగా మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రమే కట్టుతప్పుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. కానీ క్రమశిక్షణ చర్యలను తీసుకునే పరిస్థితుల్లో పార్టీ నాయకత్వం లేదన్నది వాస్తవం. కొలికపూడి శ్రీనివాసరావు నుంచి మొదలుపెడితే ఎవరూ ఏమీ తక్కువ కాదన్నట్లు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, తంబళ్లపల్లి ఇన్ ఛార్జి జయప్రకాష్ రెడ్డి ఇలా ఒక్కరు కాదు.. అనేక మంది యువ ఎమ్మెల్యేలు అనేక వివాదాల్లో వరసగా చిక్కుకుంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడంతో వాటిని సంపాదించుకునేందుకు తపన పడే వారి సంఖ్య ఎక్కువగా కననపడుతుంది. అందులోనూ ఇసుక, మద్యం వంటి అంశాల్లోనూ ఎమ్మెల్యేల జోక్యం ఉండటంతో అధినాయకత్వానికి తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. వారిని ఆపడం ఎలాగో తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి కూడా అంతు చిక్కని సమస్యగా మారింది. అపార రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు సయితం ఏమీ చేయలని పరిస్థితుల్లో ఉన్నారు.. ఇక తాజాగా 48 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల్లోనూ పాల్గొనడం లేదంటే ఏ రేంజ్ లో వారి థిక్కార స్వరం వినిపపడుతుందో అర్థం చేసుకోవచ్చు. ఎన్నడూ లేనిది తెలుగుదేశం పార్టీలో ఇలాంటి పరిస్థితి రావడానికి నాయకత్వం యాభై శాతం కారణమయితే.. ఎన్నికల్లో పెరిగిపోయిన విపరీతమైన ఖర్చు కూడా మరొక కారణంగా చెప్పాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నా 48 మంది ఎమ్మెల్యేలు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారంటే నాయకత్వాన్ని కేర్ చేయకపోవడమేనని స్పష్టంగా అర్థమవుతుంది. ఇది రానున్న ప్రమాదానికి సంకేతాలుగానేన చెప్పాలి. ఉన్న 135 ఎమ్మెల్యేల్లో 48 మంది ఎమ్మెల్యేలంటే 38 శాతం అస్సలు ప్రభుత్వాన్ని పార్టీని పట్టించుకోలేదనే భావించాలి. వీరంతా సొంత పనులు, వ్యాపారాలకు మాత్రమే పరిమితమయ్యారు. టీడీపీకి నిజంగా ఇది వేకప్ కాల్. దీని నుంచి బయట పడకపోతే ఇబ్బందులు తప్పవు. అందుకే చంద్రబాబు నాయుడు సరైన సమయంలో సరైన నిర్ణయం అని నాన్చకుండా సీరియస్ యాక్షన్ దిగాలని పార్టీ క్యాడర్ కోరుకుంటుంది.


### సరైనా సమయంలో సరైన నిర్ణయం

తిరువూరు వివాదంలో తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కమిటీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుదే తప్పని తేల్చింది. ఇది ఊహించని విషయమేమీ కాదు. కొలికపూడికి వివాదమూ కొత్తేమీ కాదు. గతంలో అనేక వివాదాల్లో చిక్కుకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. చంద్రబాబు హెచ్చరికలంటే ఆయనను దగ్గర నుంచి చూసిన వారికి అందరికీ తెలుసు. చంద్రబాబు నాయుడు హెచ్చరికల కంటే రాజకీయ భవిష్యత్ పైనే ఎక్కువగా హిత బోధ చేయడం అలవాటు. అందుకే కొలికపూడి పెద్దగా పట్టించుకోలేదన్న టాక్ కూడా పార్టీలో వినిపిస్తుంది. అయితే క్రమశిక్షణ కమిటీ ఈ వివాదంలో కొలికపూడి శ్రీనివాసరావుదే తప్పని తేల్చినా ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకునే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది వాస్తవం... పోలింగ్ పెరిగితే ఎవరికి లాభం? ఇంకా మూడేళ్ల సమయం... శాసనసభ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేయడం వేరు. కానీ కొలికపూడి రూటు వేరు. ఆ సంగతి పార్టీలో ప్రతి ఒక్కరికీ తెలుసు. కొలికపూడిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే మూడేళ్ల పాటు తలనొప్పులు భరించాల్సి ఉంటుంది. అసెంబ్లీలోనూ, బయటా ఆయన వ్యవహార శైలి మారుతుంది. ఆయనను అడ్డుకునే పరిస్థితి ఎవరూ చేయరు. కొలికపూడి శ్రీనివాసరావును సామాజికవర్గంలో చూడకపోయినా, ఆయన రాజకీయాలను లోతుగా అధ్యయనం చేసిన వ్యక్తి అని తెలుసు. ఆయన టీడీపీలో ప్రతి రోజూ ఏదో ధౌంజడ్ వాలాను పేలుస్తూ వెళతాడు. అసలు విషయాలు పక్కదారి పట్టి కొలికపూడి హైలెట్ అయ్యే అవకాశాలున్నాయి. అందుకే చంద్రబాబు నాయుడు సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటానని చెప్పడం వెనక కూడా ఇదే కారణం. వచ్చే ఎన్నికల వరకూ ఓపిగ్గా కొలికపూడి శ్రీనివాసరావును భరించడం తప్ప మరో మార్గం చంద్రబాబుకు లేదు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా కొలికపూడికి టిక్కెట్ ఇవ్వకపోవచ్చు. ఆ విషయం కొలికపూడికి కూడా అర్థమయి ఉంటుంది. కానీ ఈ మూడేళ్ల పాటు ఆయనపై పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకుంటేనే ఇద్దరికీ ఉత్తమం అన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతుంది. దూకుడా అధినాయకత్వం నిర్ణయం తీసుకుంటే ఇక కొలికపూడి వేసే సర్జికల్ స్ట్రయిక్స్ ను నిత్యం భరించాల్సి వస్తుంది. అంత సాహసం పార్టీ నాయకత్వం చేయకపోవచ్చు. కాబట్టి కొలికపూడి శ్రీనివాసరావుపై ఇప్పట్లో చర్యలు తీసుకోరన్నది వాస్తవం. అదే సమయంలో వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వరన్నది కూడా అంతే నిజం. అందుకోసమే చంద్రబాబు బహుశా చంద్రబాబు ఆ డైలాగ్ వాడి ఉంటారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# ప్రతి మండలంలోనూ 20 నుంచి 30 వర్క్ స్టేషన్లు

**రాజమండ్రి, నవంబర్ 11, పెన్ పవర్:**
ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ 20 నుంచి 30 వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్ల ఏర్పాటు కోసం ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని ఏపీ కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఐటీ, ఐటీ ఆధారిత సంస్థల ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసుకునేందుకు వీలుగా.. ఈ వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ వర్క్ స్టేషన్ల ద్వారా ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునే వెసలుబాటు కలుగుతుంది. అటు వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వం నుంచి సాయం, ఉపాధి లభించనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి మండలంలో వర్క్ స్టేషన్లు ఏర్పాటుచేయాలని సంకల్పించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధానమైన స్పేర్ వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి మండలంలోనూ 20 నుంచి 30 వరకూ వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. అలాగే వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసే వారికి ఆర్థిక సాయం కూడా అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. కేబినెట్ భేటీలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది.మరోవైపు రాష్ట్రంలోనియువతకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతున్న సంగతి తెలిసిందే. 18 నుంచి 50 ఏళ్లలోపు ఉండి.. టెక్నాలజీపై అవగాహన, విద్యార్హత కలిగిన వారికి ఈ విధానంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కౌశలం సర్వే చేపట్టారు. ప్రస్తుతం సర్వే పూర్తవగా.. వివరాలను నమోదు చేసుకున్న వారికి తదుపరి ప్రక్రియ ప్రారంభించనున్నారు. వీరితో పాటుగా.. వివిధ కంపెనీలలో పనిచేస్తూ ఇప్పటికే వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న వారికిప్రతి మండలంలో వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసి.. బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ, ఇతరత్రా సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ వర్క్ స్టేషన్‌లో కనీసం 20 నుంచి 25 మంది పని చేసుకునేలా సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తారు. మరోవైపు చెన్నై,
బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగుల్లో ఏపీకి చెందిన వారు చాలా మంది ఉంటున్నారు. మారుమూల గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఏపీకి చెందిన యువత ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారు.
అయితే ఇలాంటి వారు ఇంటి నుంచి పనిచేసేలా వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తే.. వారికి ఇంటి అద్దె, రవాణా, ఇతర ఖర్చులు తగ్గటంతో పాటుగా ఆయా కంపెనీలకు నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ వర్క్ స్టేషన్ల ఆలోచన చేశారు. ఇవి కార్యరూపం దాల్చిన తర్వాత.. ప్రభుత్వం ప్రైవేటు ఐటీ, ఇతర సంస్థల యాజమాన్యాలతో చర్చలు జరపనుంది. ఇవి అమల్లోకి వస్తే అటు ఉద్యోగులతో పాటుగా.. ఏర్పాటు చేసే వారికి కూడా ఉపాధి, ప్రభుత్వ సాయం అందుతుంది.

# తీర ప్రాంతాల్లో భారీగా క్లస్టర్లు...



**ఒంగోలు, నవంబర్ 11, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసింది. తీరం వెంబడి పోర్టులతో పాటు పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే సేవలు అందిస్తున్న పోర్టులతో పాటు.. నిర్మాణంలో ఉన్న పోర్టుల సమీపంలో పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటుకి సిద్ధమవుతోంది. ఈ మేరకు పోర్టు ప్రాక్సిమల్ ఏరియాలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 1,220 కోట్లు కేయాయించాలనే ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ఒక్కో పోర్టు సమీపంలో వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్‌కు సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. పోర్టులు, అనుబంధ పరిశ్రమలతో లక్షల మందికి ఉపాధి కల్పించే సామర్థ్యం ఈ తీర ప్రాంతానికి ఉంది. అయితే చాలా ప్రభుత్వాలు తీర ప్రాంత అభివృద్ధిపై సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లలేకపోయాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తీర ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించింది. రాష్ట్రంలోని తీర ప్రాంతంలో పోర్టులు.. వాటికి అనుసంధానంగా పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించింది. తీర ప్రాంతం వెంట జిల్లాల్లో మారిటైం ప్రాజెక్టులు తెచ్చేలా ప్రణాళికలు రూపొందించింది. అందుకోసం పోర్టు ప్రాక్సిమల్ ఏరియా.. అంటే పోర్టు నుంచి కనీసం రెండు మూడు కి.మీ. పరిధిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి రూ. రూ.1,220 కోట్లతో ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.ఓడరేవు సమీపంలో జరిగే కార్యకలాపాలకు అనుగుణంగా.. ఆయా క్లస్టర్లు అభివృద్ధి చేయనున్నారు. దాని కోసం పోర్టుకు సమీపంలో ఉన్న ఉప్పు భూములను వినియోగించుకోవాలని భావిస్తున్న ప్రభుత్వం.. ఆ భూములను రాష్ట్రానికి కేటాయించేలా కేంద్రాన్ని కోరాలని ప్రయత్నాలు చేస్తోంది. ఇలాంటి పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధితో పాటు.. పోర్టు ప్రాక్సిమల్ ప్రాంతంలో ఉన్న గ్రామాలను కలుపుకుని నగరాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నగరాలకు కావాల్సిన మౌలికసదుపాయాల నిర్మాణానికి.. సాగరమాల 2.0 నిధులు ఉపయోగించుకునేలా ప్రణాళికలు రచిస్తోంది.ఏపీలో ఇప్పటికే విశాఖపట్నం, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నంలో పోర్టులు ఉన్న సంగతి తెలిసిందే. వీటికి అదనంగా.. మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ సెజ్‌లో కొత్త పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. అంతేకాకుండా నావల్ ఆల్టర్నేటివ్ ఆపరేషన్స్ కోసం రాంబిల్లిలో.. మరో పోర్టును నిర్మిస్తున్నారు. వీటికి అదనంగా నక్కపల్లి, దుగరాజపట్నంలో పోర్టులు నిర్మించాలని ప్రభుత్వం అనుకుంటోంది.

ఇలా ప్రతి 50 కిలోమీటర్లకు ఓ పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్‌లు, పోర్టు ఆధారిత పారిశ్రామిక క్లస్టర్లు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇప్పటికే ఉన్న విశాఖపట్నం పోర్టు సమీపంలో సముద్ర ఆధారిత వాణిజ్యాన్ని ప్రోత్సహించేలా క్లస్టర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయి. మూలపేట పోర్టు సమీపంలో రసాయన పరిశ్రమలు, వాటికి అనుబంధ కార్యకలాపాలు నిర్వహించే యూనిట్ల క్లస్టర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాంబిల్లిలో నిర్మిస్తున్న పోర్టు సమీపంలో రక్షణరంగ పరిశ్రమల కోసం క్లస్టర్.. కాకినాడలో పెట్రోలియం ఆయిల్, లూబ్రికెంట్స్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు వీలుగా క్లస్టర్.. మచిలీపట్నంలో హెవీ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ రంగానికి సంబంధించిన క్లస్టర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇలా రామాయపట్నం, కృష్ణపట్నం, దుగ్గరాజపట్నం వంటి పోర్టుల సమీపంలో.. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రంగాలకు చెందిన పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# జడేజాను రిటైన్ చేసుకోవాలి.. CSK కోసం చేసిన పోరాటం మర్చిపోకూడదు: రైనా



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నుంచి స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ట్రేడింగ్ ద్వారా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు వెళుతున్నాడనే వార్తలు ప్రస్తుతం సంచలనంగా మారాయి. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 12 సీజన్ ల పాటు చెన్నై జట్టులో కొనసాగిన ఈ స్టార్ ఆల్ రౌండర్ ను చెన్నై సూపర్ కింగ్స్ వదులుకోవడానికి సిద్ధమైంది. సూపర్ కింగ్స్ తమ జట్టులోకి రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ ను ట్రేడింగ్ ద్వారా తీసుకోనుంది. శాంసన్ చెన్నై జట్టులోకి వస్తే ట్రేడింగ్ ద్వారా వారు జడేజాతో పాటు ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ సామ్ కరణ్ ను రాజస్థాన్ కు ఇవ్వడానికి అంగీకరించినట్టు తెలుస్తుంది.


అధికారిక ప్రకటన రాకపోయినా ఈ ట్రేడింగ్ దాదాపు కన్ఫర్మ్ అయినట్టు గట్టిగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ లెజెండరీ ఆటగాడు సురేష్ రైనా ఆల్ రౌండర్ జడేజాపై చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. రైనా మాట్లాడుతూ ఇలా అన్నాడు. "జడేజాను చెన్నై సూపర్ కింగ్స్ ఖచ్చితంగా రిటైన్ చేసుకోవాలి. అతను %జూఖ%కు గన్ ప్లేయర్. చెన్నై జట్టు కోసం ఎన్నో సంవత్సరాలు అతను చేసిన కృషి మరువలేనిది. కాబట్టి సర్ జడేజా చెన్నై జట్టుతోనే ఉండాలి". అని రైనా చెప్పుకొచ్చాడు. పెద్ద పెద్ద స్పోర్ట్స్ నివేదికలు ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేయడంతో ఈ ట్రేడింగ్ దాదాపు సెట్ అయినట్టు సమాచారం. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. జడేజా ఇప్పటివరకు 254 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. ఈ మెగా టోర్నమెంట్‌లో ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, దినేష్ కార్తీక్ తర్వాత అత్యధిక మ్యాచ్ లాడిన ఐదో ప్లేయర్ గా నిలిచాడు. 143 వికెట్లతో చెన్నై సూపర్ కింగ్స్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ కూడా జడేజాని కావడం విశేషం. 16 పరుగులకు 5 వికెట్లు పడగొట్టి అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను సాధించాడు. ధోనీతో పాటు అత్యధిక ప్లేయర్-ఆఫ్-ది-మ్యాచ్ అవార్డులు (16) కూడా జడేజా సొంతం. 2022లో జడేజాను చెన్నై కెప్టెన్ గా నియమించిన జట్టు ఘోరంగా ఆడడంతో మళ్ళీ ధోనీనే సారధిగా నియమించింది. 19 ఏళ్ల వయసులో జడేజా ఐపీఎల్‌లో ప్రాతినిధ్యం వహించిన తొలి జట్టు ఆర్ఆర్. 2008లో అతను టైటిల్ గెలుచుకున్న తొలి జట్టు కూడా అదే. జడేజా మొదటి రెండు సీజన్లలో ఆర్ఆర్ తరఫున ఆడాడు. 2010లో ముంబై ఇండియన్స్‌తో నేరుగా ఒప్పందంపై చర్చలు జరపడానికి ప్రయత్నించినందుకు ఐపీఎల్ అతనిని సస్పెండ్ చేసింది. నిషేధం తర్వాత జడేజా 2011లో కొచ్చి టస్కర్స్ తరఫున ఆడాడు. 2012లో %జూఖ% 2 మిలియన్లకు కొనుగోలు చేసింది.

# జమ్మూ కాశ్మీర్ చారిత్రాత్మక గెలుపు.. 65 సంవత్సరాల తర్వాత రంజీ ట్రోఫీలో ఢిల్లీపై విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీలో భాగంగా జమ్మూ కాశ్మీర్ చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. రంజీ ట్రోఫీలో ఢిల్లీని ఓడించి సంచలన విజయాన్ని నమోదు చేసింది. 65 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత రంజీ ట్రోఫీలో ఢిల్లీపై జమ్మూ కాశ్మీర్ గెలవడం విశేషం. రాజధానిలో ఒక రోజు ముందు జరిగిన పేలుడు తర్వాత కట్టుదిట్టమైన భద్రత మధ్య మ్యాచ్ జరిగింది. మంగళవారం (నవంబర్ 11) అరుణ్ జైట్లీ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో 7 వికెట్ల తేడాతో ఢిల్లీపై జమ్మూ కాశ్మీర్ అలవోక విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ విజయంతో జమ్మూ కాశ్మీర్ ఈ సీజన్‌లో రెండో విజయాన్ని నమోదు చేసుకొని గ్రూప్ డి స్టాండింగ్స్‌లో ముంబై తర్వాత రెండో స్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచి జమ్మూ అండ్ కాశ్మీర్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ బ్యాటింగ్ లో విఫలమైంది. జమ్మూ అండ్ కాశ్మీర్ పేసర్ ఔకిబ్ నబీ 35 పరుగులకు 5 వికెట్లు పడగొట్టడంతో ఢిల్లీ తమ తొలి ఇన్నింగ్స్‌లో 211 పరుగులకు ఆలౌటైంది. వంశజ్ శర్మ (2/57), అబిద్ ముష్తాక్ (2/30) రాణించారు. ఆ తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన జమ్మూ అండ్ కాశ్మీర్ 310 పరుగులు చేసింది. కెప్టెన్ పరాస్ డోగ్రా 106 పరుగులు చేసి జట్టును ముందుండి నడిపించాడు. అబ్దుల్ సమద్ 85 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడడంతో పాటు.. కన్హయ్య వాధవన్ (47) రాణించాడు. తొలి ఇన్నింగ్స్ లో వీరు ముగ్గురు అద్భుతమైన బ్యాటింగ్ కారణంగా జమ్మూ అండ్ కాశ్మీర్ కు తొలి ఇన్నింగ్స్ లో 99 పరుగుల ఆధిక్యం లభించింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ లో ఢిల్లీ 277 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ ఆయుష్ బడోనీ 72, ఆయుష్ దోసేజా 62 పరుగులతో రాణించారు. ఒక దశలో 5 వికెట్ల నష్టానికి 267 పరుగులతో పటిష్టంగా కనిపించిన ఢిల్లీ చివరి ఐదు వికెట్లను 10 పరుగుల తేడాలో కోల్పోయింది. స్పిన్నర్ వంశజ్ శర్మ 68 పరుగులకు 6 వికెట్లు పడగొట్టి ఢిల్లీ వెన్నువిరిచాడు. 179 పరుగుల స్వల్ప టార్గెట్ ను జమ్మూ అండ్ కాశ్మీర్ మూడు వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసి గెలిచింది.

# తొలి టెస్టుకు ర్యాంక్ టర్నర్ లేదు.. ఈడెన్ గార్డెన్ పిచ్‌పై క్లారిటీ ఇచ్చిన గంగూలీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగనున్న తొలి టెస్టుపై ఆసక్తి నెలకొంది. నవంబర్ 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ తొలి టెస్టుకు ఆతిథ్యమిస్తుంది. ఓ వైపు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్న సౌతాఫ్రికా.. మరోవైపు స్వదేశంలో తిరుగులేని టీమిండియా. దీంతో ఈ టెస్ట్ మ్యాచ్ పై భారీ హైప్ నెలకొంది. ఈ మ్యాచ్ కు టికెట్స్ కూడా ఇప్పటికే సోల్డ్ ఔట్ అయిపోవడం విశేషం. సొంతగడ్డ కావడంతో టీమిండియా ఈ మ్యాచ్ లో ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. ఆరేళ్ల తర్వాత ప్రతిష్టాత్మక ఈడెన్ గార్డెన్స్ లో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కు ముందు పిచ్ ఎలా ఉండబోతుందో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (%జూదీ%) అధ్యక్షుడు గంగూలీ ఒక క్లారిటీ ఇచ్చారు. ఇండియా, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగబోయే తొలి టెస్టుకు భారత క్రికెట్ జట్టు స్పిన్-ఫ్రెండ్లీ పిచ్ కోసం రిక్వెస్ట్ చేయలేదని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (%జూదీ%) అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ధృవీకరించారు. ఈడెన్ గార్డెన్స్‌లో భారత జట్టు యాజమాన్యం ర్యాంక్-టర్నర్ పిచ్ కావాలని అడగకపోవడంతో ఈ మ్యాచ్ లో బ్యాటర్లు పరుగుల వరద పారించడం ఖాయంగా కనిపిస్తుంది. గత ఏడాది న్యూజిలాండ్ తో జరిగిన టెస్ట్ సిరీస్ లో 0-3 తేడాతో ఓడిపోవడంతో ప్రత్యేక స్పిన్ ట్రాక్స్ తయారు చేయడంలో కాస్త వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తుంది. పిచ్ గురించి క్యూరేటర్ మాట్లాడుతూ ఇలా అన్నాడు. " పిచ్ పై చాలా త్వరగా పగుళ్లు కనిపించే అవకాశం ఉంది. ఆట ముందుకు సాగుతున్న కొద్దీ బంతి గరుకుగా మారుతుంది. ఇలా జరగడం వలన రివర్స్ స్వింగ్‌కు హెల్ప్ అవుతుంది. బుమ్రాలాంటి ఫాస్ట్ బౌలర్లకు ఇది కలిసొచ్చే విషయం. వికెట్ స్థిరంగా బౌన్స్ అవడంతో పాటు బ్యాటర్లకు సహకరిస్తుంది. నిజానికి ఇది చాలా మంచి బ్యాటింగ్ వికెట్. అని పిచ్ క్యూరేటర్ తెలిపారు. 2019లో ఇండియా- బంగ్లాదేశ్ పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ తర్వాత ఈడెన్‌లో జరగబోయే తొలి టెస్ట్ ఇదే కావడం గమనార్హం.

# సంతాన ప్రాప్తిరస్తు.. చాందిని మెరుపులే మెరుపులు



ఒక తెలుగమ్మాయికి అవకాశం రావడమే గొప్ప అనుకుంటే, ఇప్పుడు చాలా మంది తెలుగమ్మాయిలదే గ్లామర్ ఇండస్ట్రీలో హవా. కేవలం తెలుగు చిత్రాల్లోనే కాదు, ఇరుగు పొరుగు భాషల్లోను రాణిస్తున్న తెలుగమ్మాయిలు ఉన్నారు. ఇక సోషల్ మీడియాలు, ఇతర డిజిటల్ మాధ్యమాల ద్వారా తమను తాము పరిచయం చేసుకుని నటీనటులుగా ఎదుగుతున్న వారు ఉన్నారు. ఆరంభం లఘు చిత్రాలతో పాపులరైన చాందిని చౌదరి తెలుగు చిత్రసీమలో కథానాయికగా అవకాశాలు అందుకుని, బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో కెరీర్ బండిని నడిపిస్తున్న సంగతి తెలిసిందే. కొన్నేళ్లుగా చాందిని చౌదరి నటనా రంగంలో కెరీర్ ని విజయవంతంగా కొనసాగిస్తోంది. కేటుగాడు సినిమాతో తెలుగు సినిమారంగంలోకి ప్రవేశించిన చాందిని విశాఖ అమ్మాయి. బెంగళూరులో చదువుతున్న సమయంలోనే లఘుచిత్రాలలో నటించింది. ఆరంభం యమ్.ఆర్ ప్రొడక్షన్స్ వారి %-%ది వీక్%-% అనే లఘు చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఆ తర్వాత ప్రేమ ప్రేమ, లవ్ ఎట్ ఫస్ట్ సైట్, ట్రూ లవ్, అప్రోచ్, ప్రపోజల్, మధురం, సాంబార్ ఇడ్లీ, లక్కీ, టూ సైడ్ లవ్, ఫాల్ ఇన్ లవ్, రోమియో జూలియట్ ఇలా వరుసగా లఘు చిత్రాలలో నటించగా చాందినికి గుర్తింపునిచ్చాయి. మొదట్లో యువ కథానాయకుడు రాజ్ తరుణ్ తో కలిసి చాలా లఘు చిత్రాలలో నటించి విజయవంతమైన జంటగా పేరు తెచ్చుకున్నారు. అందులో ఒకటి



%-%ది బ్లైండ్ డేట్%-%. అయితే ఈ జంట పెద్ద తెరపై మాత్రం కలిసి నటించలేదు.

2013లో వచ్చిన మధురం లఘుచిత్రంలో చాందిని నటనను చూసిన ముళ్ళపూడి వరా, కె.రాఘవేంద్రరావులు %-%కుందనపు బొమ్మ%-% అనే చిత్రంలో అవకాశం ఇచ్చారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమా 2015 జనవరిలో ప్రారంభమైంది. 2015లో కేటుగాడు చిత్రంతో తెలుగు చలన చిత్ర తెరకు పరిచయం అయ్యింది. అంతకుముందు తను లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాలలో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత కేటుగాడు సినిమాలో కథానాయికగా నటించిన చాందిని బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాలలో కూడా నటించింది. 2018లో వచ్చిన మను సినిమాలో తన పాత్రకు ప్రశంసలు అందుకుంది. 2020లో సుహాస్ సరసన కలర్ ఫోటో సినిమాలో నటించింది. ఆ తర్వాత కెరీర్ పరంగా వెనుదిరగలేదు. ఇప్పుడు చాందిని చౌదరి కథానాయికగా, విక్రాంత్ కథానాయకుడిగా నటించిన %-%సంతాన ప్రాప్తిరస్తు%-% విడుదలకు సిద్ధమవుతోంది. మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్‌లపై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్విప్రసాద్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. ఈ సినిమా టీజర్ , ట్రైలర్‌కు ఇప్పటికే అద్భుత స్పందన వచ్చింది. నవంబర్ 14న సినిమా థియేటర్లలో విడుదల కానుంది. సోమవారం సాయంత్రం ప్రీరిలీజ్ వేడుకలో చిత్రబృందం సందడి చేసింది. ఈ వేడుక ఆద్యంతం చాందిని చౌదరి మిరుమిట్లు ప్రత్యేక ఆకర్షణగా మారాయి. అచ్చ తెలుగు అమ్మాయి ట్రెడిషనల్ దుస్తుల్లో ఎంతో అందంగా కనిపించింది. ఈ సినిమా ట్రైలర్ కు పాజిటివ్ బజ్ రావడంతో చిత్రబృందం రెట్టించిన ఆనందంతో ప్రచారంలో వేగం పెంచింది.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com